గురువారం
25-1-2024
సంపుటి : 20 సంచిక : 136
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## పర్మినెంట్ ఓటర్ కార్డుకు

# అడుగు పడాలి

- ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి
- ఎన్నికల సంస్కరణలపై ఇసి దృష్టి సారించాలి

ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు.




**న్యూఢిల్లీ, జనవరి 24 (నినాదం న్యూస్) :** ఓటరు దినోత్సవాన ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ సంస్కరణలపైనా చర్చించాలి. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్న దానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ ➤ 2వ పేజీలో..

## సిఎంను ఎమ్మెల్యేలు కలిస్తే...

# తప్పేంటి

- సమస్యలు వివరించే హక్కు వారికి లేదా
- దీనిపై కావాలనే కొందరి దుష్ప్రచారం
- సిఎంను ఎవరైనా కలవవచ్చన్న మంత్రి దామోదర
- తమ కలయికలో రాజకీయం లేదని సునీత స్పష్టీకరణ

సిఎంగా ఉన్న వ్యక్తిని ఏ రాజకయీ పార్టీకి చెందిన వారైనా కలవవచ్చు. తమ సమస్యలను ముఖ్యంగా నియోజకవర్గ సమస్యలను చర్చించవచ్చు. కానీ దౌర్భాగ్య మేమంటే అలాంటి ఓ మంచి ఆచారాన్ని తుంచేశారు. దీంతో విపక్షంలో ఉన్న ఏ పార్టీకి చెందిన వారైనా సిఎంను కలిస్తే పార్టీ మారుతారన్న ప్రచారాన్ని చేస్తున్నారు. ఇది మంచిపద్ధతి కాదు. తాజాగా నలుగురు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సిఎం రేవంత్ రెడ్డిని కలవడం ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపుతోంది. అయితే సిఎం రేవంత్‌ను ఎవరైనా, ఏ పార్టీ వారైనా కలవ వచ్చని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.



**హైదరాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్):** ఇది సరైనపద్దతి కూడా. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. అలాగే తాము కలవడంపై విమర్శలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా ఖండించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవా లను పక్కన పెట్టిన బీఆర్ ఎస్.. ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగింది. లోక్ సభ ఎన్నికల్లో ఎలాగైనా రెండంకెల స్థానాలను గెలవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ తరుణంలో సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్‌ఎస్‌కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను తన నివాసంలో మంగళవారం కలిశారు. దీంతో వారు పార్టీ మారుతున్నారనే ప్రచారం సాగింది. సిఎంతో భేటీపై మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యేలు కూడా ఖండించారు. ➤ 2వ పేజీలో..

## హామీల అమలుకు

# కదులుతున్న సర్కార్

- మెగా డిఎస్సీ నిర్వహణ కోసం కసరత్తు
- పార్లమెంట్ ఎన్నికల్లోపే నోటిఫికేషన్

**హైదరాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఓ వైపు ఆరు గ్యారెంటీల అమలుపైనా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే మూసేసిన పాఠశాలలను తెవాలని సిఎం రేవంత్ ఆదేశించారు., ఇందుకోసం మెగా డిఎస్సీ నిర్వహించాలని కూడా ఆదేశించారు. ఈక్రమంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందడుగు పడింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. 2లో..

# మేం పార్టీ మారడం లేదు

**సమస్యలపై చర్చకు సిఎం రేవంత్‌తో భేటీ - ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల వెల్లడి**



**హైదరాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్):** తాము పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. మంగళవారం సీఎంను కలిసి నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరినట్లు స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ➤ 2వ పేజీలో..

## త్వరగా రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ




**చేపట్టాలంటూ సిఎంకు కిషన్ రెడ్డి లేఖ**

**హైదరాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్) :** భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలని ఆ లేఖలో కోరారు. భారతమాల పథకంలో భాగంగా తెలంగాణ ➤ 2వ పేజీలో..

## త్వరలోనే యూనివర్సిటీలకు కొత్త విసిలు

**అధ్యాపక పోస్టులపైనా కసరత్తు - నియామాకాలపై ప్రభుత్వం దృష్టి**

**హైదరాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్):** తెలంగాణలోని యూనివర్సిటీలకు కొత్త ఉపకులపతులు, ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం దృష్టి సిరించింది. వీలైనతంత త్వరగా వీటిని నింపాలని చూస్తోంది. నిరుద్యోగ విద్యావంతులు కూడా పోస్లుల భర్తీపై ఆశగా ఉన్నారు. ఈ క్రమంలో విసిల నియామకానికి మార్గం ➤ 2వ పేజీలో..




## హైదరాబాద్ ప్రాపర్టీ షో 13వ ఎడిషన్‌ను

# ప్రకటించిన క్రెడాయ్

హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 2024 మార్చి 8 నుండి 10వ తేదీ వరకు క్రెడాయ్ హైదరా బాద్ ప్రాపర్టీ షో 2024 జరుగనుంది. ఒకే చోట నగరంలోని అత్యధిక సంఖ్యలో బిల్డర్‌ల వద్ద ఉత్తమమైన డీల్‌లను పొందేందుకు, అత్యుత్తమ గృహాలను ఎంచుకోవడానికి ఉత్తమ అవకాశం.




## ఇండియా కూటమిలో

# లుకలుకలు

- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ
- బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు



**కోల్‌కతా:** పశ్చిమ బంగా ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు. బెంగాల్లో బిజెపిని ఓడించాలంటే తాను ఒంటరి పోరాటం చేయడమే మంచిదని నిర్ణయించానని అన్నారు. అందుకే ఈ సారి జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే ➤ మిగతా 2వ పేజీలో..

## భారతరత్న అవార్డుల్లో

# రాజకీయం

- పదేళ్లుగా పివిని విస్మరిస్తున్న బిజెపి
- ఠాకూర్‌కు భారతరత్నతో మరోమారు చర్చ



**న్యూఢిల్లీ, జనవరి 24 (నినాదం న్యూస్) :** భారతదేశ ఆర్థిక స్థితిగతులను అనూహ్యంగా మార్చి పారిశ్రామిక ప్రగతికి గేట్లు తెరిచిన ఆర్థిక సంస్కర్త దివంగత పివి నరసింహారావు. మునిగిపోతున్న భారత ఆర్థిక స్థితిగతులను చక్కదిద్దిన అభినవ చాణక్యుడు ఆయన. అందుకే దేశం ఇవాళ విదేశాలతో పోటీ పడేలా చేయడం తన దూరదృష్టితో నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన ➤ మిగతా 2వ పేజీలో..

## జ్ఞానవాపి మసీదు సర్వే నివేదికపై

# కీలక ఆదేశాలు

**సర్వేను ఇరువర్గాలకు ఇవ్వాలన్న కోర్టు**



**వారణాసి :** జ్ఞానవాపి మసీదు సర్వే నివేదికపై వారణాసి జిల్లా కోర్టు బుధవారంనాడు కీలక ఆదేశాలిచ్చింది. సర్వే నివేదిక హార్డ్ కాపీని పిటిషనర్లు, కేసు సంబంధీకులకు అందజేయాలని పేర్కొంది. అయితే నివేదక ప్రతిని మాత్రం తర్వాత బహిరంగం చేస్తారు. నెలరోజుల క్రితం ఆర్కియాల జికల్ సర్వే ఆఫ్ ఇండియా ఏఎస్ఐ తమ నివేదికను సీల్ వేసిన కవర్‌లో కోర్టుకు అందజేసింది. దీనిపై కోర్టు బుధవారంనాడు ఇచ్చిన ఆదేశాల ➤ మిగతా 2వ పేజీలో..

## గణతంత్ర వేడుకలకు ఇద్దరు

# తెలంగాణ మహిళలు

**ఎంపిక చేసి పంపిన ప్రభుత్వం**




**హైదరాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్) :** 75వ గణతంత్ర దినోత్సవం కోసం యావత్ భారత్ సిద్దమైంది. ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు ఈ సారి 1500 మంది రైతులు వేడుకలకు హాజరవుతారు. ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వస్తున్నారు. ఎప్పటిలాగే శకటాల ప్రదర్శన, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ➤ 2వ పేజీలో..

## ప్రజలను అవమానించేలా...

# పోస్టులు సరికాదు



**సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి - బిఆర్‌ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కెటిఆర్ చురకలు**

**కరీంనగర్, జనవరి 24 (నినాదం న్యూస్):** ప్రజలను కించపరిచేలా మాట్లాడొద్దని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా వారి యర్స్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలను తప్పుపట్టేలా పోస్టులు పెట్టవద్దన్నారు. ప్రజలు ఎప్పుడూ తప్పు చేయరని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '2001 ఏప్రిల్ 27 నాడు జలదృశ్యంలో పార్టీ పుట్టిన నాడు మొదటి సమావేశం జరిగింది. ఆ నాడు ఉద్యమానికి ఊపిరిలూదింది.. ఊపిరిపోసింది ఇదే కరీంనగర్ గడ్డ. ఎస్సారార్ కాలేజీలో ఆ నాడు 2లక్షల పైచీలుకు తెలంగాణ ప్రజలు కదిలివచ్చి.. తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉంది.. తెలంగాణ నినాదం సజీవంగా.. తెలంగాణ రావాలన్న కోరిక బలంగా ఉందని దేశం మొత్తానికి



# బిఆర్‌ఎస్‌లో ఆధిపత్య పోరు

- మెదక్ సీటు కోసం కవిత పట్టు
- అంతర్గత కుమ్ములాటల్లో కెసిఆర్ కుటుంబం
- హరీష్ ప్రోద్బలంతోనే సిఎంతో ఎమ్మెల్యేల భేటీ
- బిజెపి నేత రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



**సిద్దిపేట, జనవరి 24 (నినాదం న్యూస్) :** మెదక్ ఎంపీ సీటుకోసం కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని బీజేపీ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మెదక్ నుంచి పోటీకి ఎమ్మెల్సీ కవిత పట్టుబడుతోందని అందుకే హరీష్ రావు బ్లాక్ ➤ 4వ పేజీలో..

# పర్మినెంట్ ఓటర్ కార్డుకు అడుగు పడాలి

వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్ని కలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగు తాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తర వాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపా తంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకులు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధార పడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దుతారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్లు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే ప్రక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగుతోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం ముందుకు సాగాల్సి ఉంది.

# హామీల అమలుకు కదులుతున్న సర్కార్

ఈమేరకు పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుల వివరాలను సేకరిస్తోంది. ఈ సంవత్సరం మొత్తం 3,800 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వీరంతా 2021లోనే పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రిటైర్మెంట్ వయసును మూడేళ్లు పెంచిన నేపథ్యంలో ఇప్పటి వరకు పనిచేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి పదవీ విరమణలు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉండటంతో పాఠశాల విద్యాశాఖ ఆయా గణాంకాలను సేకరించింది. గతేడాది ఆగస్టులో 5,089 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఖాళీల సంఖ్యను పెంచి 'మెగా డీఎస్సీ' చేపట్టాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే పాత నోటిఫికేషన్‌కు సుమారు మరో 5 వేల ఖాళీలను కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు దాదాపు 1,500 స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని అనుకుంటున్నారు. ఇప్పటికే పనిచేస్తున్న వారికి పదోన్నతులు తదితర వాటిపై ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం రావాల్సి ఉంది. మొత్తానికి ముఖ్యమంత్రి వద్ద మరోసారి చర్చించి తుది ఆమోదం పొందాల్సి ఉందని.. తాము అంతా సిద్ధం చేసి ఉంచామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది అత్యధికంగా హైదరాబాద్‌లో 370 మంది టీచర్లు రిటైర్ కానున్నారు. మేడ్చల్‌లో-260, ఖమ్మం-240, రంగారెడ్డి 210, సంగారెడ్డి-200, నిజామాబాద్‌లో-190 మంది ఉన్నారు. అతి తక్కువగా నారాయణపేటలో 40 మంది రిటైర్ కానున్నారు. ప్రధానంగా మొత్తం మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1.22 లక్షలు కాగా... ప్రస్తుతం 1.03 లక్షల మంది పనిచేస్తున్నారు. అంటే పనిచేస్తున్న వారిలో ఈ సంవత్సరం 3.7 శాతం మంది రిటైర్ కానున్నారు. మార్చి నెలాఖరులో 360 మంది పదవీ విరమణ చేయనుండగా.. జూన్‌లో అత్యధికంగా 700 మంది విశ్రాంత ఉపాధ్యాయులుగా మారనున్నారు. పదవీ విరమణ చేయనున్న మొత్తం ఉపాధ్యాయుల్లో 80 శాతానికిపైగా పురుషులే ఉన్నారు. ఇప్పుడు రిటైర్ అవుతున్నవారంతా 30 సంవత్సరాల కిత్రం నియమితులైనవారే ఉన్నారు.

## త్వరగా రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ

రాష్ట్రంలో నిర్మించే జాతీయ రహదారులకు భూ సేకరణ చేయాల్సి ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఎన్‌హెచ్‌ఏఐ)కి 50 శాతం నిధులు జమ చేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఇవే అంశాలకు సంబంధించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. అప్పటి ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆ ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల రెండు భాగాలుగా 347.84 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించాల్సి ఉంది. ఫస్ట్ ఫేజ్ కింద 158.64 కిలోమీటర్ల ఉత్తర భాగానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి హోదా ప్రకటించింది. 70 శాతానికి పైగా భూ సేకరణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలని గతంలో ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి. రహదారి నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. యుటిలిటీస్ కింద రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో అడ్డంగా వచ్చే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, టెలికం లైన్లను తొలగించడం తరలింపు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలి. రహదారి నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసింది. దీనిపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. యుటిలిటీస్ తరలింపు వ్యయం భరించడం సాధ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లేఖ పంపించింది. దీంతో భూ సేకరణ ప్రక్రియ నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో భూ సేకరణ అంశంపై కదలిక వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు.

# సిఎంను ఎమ్మెల్యేలు కలిస్తే తప్పేంటి

ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డి లు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంతో తమ భేటీ ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదన్న నలుగురు ఎమ్మెల్యేలు స్పష్టత ఇచ్చారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్, ప్రొటోకాల్ ఉల్లంఘన, గన్‌మెన్ల కుదింపు తదితర అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రిని కలిశామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎస్‌డీఎఫ్ నిధులు అర్ధాంతరంగా ఆపేయడం వల్ల అభివృద్ధి పనులు జరగడం లేదని అన్నారు. ప్రొటోకాల్ పాటించకుండా తమను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ అంశాలు తప్ప మరే అంశాలు తమ మధ్య చర్చకు రాలేదని వివరించారు. తమతో 30 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మంత్రి కోటిరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో దావోస్ పర్యటన ముగిచుకుని రేవంత్ హైదరాబాద్ చేరుకున్న వెంటనే ఇలా సీఎంతో భేటీ అవడం అనేక అనుమానాలకు తావిచ్చింది. అలాగే లోక్ సభ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని రేవంత్ రెడ్డి కూడా సంచలన కామెంట్స్ చేశారు. దీంతో నిజంగానే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరుతారా అన్న చర్చ మొదలైంది. సునీతా లక్ష్మారెడ్డి గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఇటీవల రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ మైలార్‌దేవ్ పల్లిలోని ప్రకాశ్ గౌడ్ నివాసానికి వెళ్లిన మంత్రి ప్రభాకర్ గౌడ్.. ఆయనతో భేటీ అయ్యారు. ప్రకాశ్ గౌడ్‌ను పొన్నం ప్రభాకర్ కలవడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరతారానే ప్రచారం కూడా జరిగింది. అయితే తాజాగా నలుగురు ఎమ్మెల్యేలు ఇచ్చిన స్పష్టతతో ప్రస్తుతానికి ఈ చర్చకు కాస్త బ్రేక్ పడే అవకాశం ఉంది. బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెసిఆర్ నాయకత్వంలోనే పని చేస్తామని, పార్టీ మారే ఉద్దేశం తమకు లేదని, కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని కోరడం తమ హక్కు అని సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని కోరడం సాధారణమేనని, మెదక్ జిల్లాకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిఎంను కోరామని, తమ ప్రతిష్ఠకు భంగం కలిగించిన వారిపై పరువు నష్టం దావా చేస్తామని సునీతా హెచ్చరించారు.

**మేం పార్టీ మారడం లేదు....** నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు మంగళవారం సాయంత్రం సీఎంను ఆయన నివాసంలో కలిశారు. ఒకేసారి నలుగురు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు రేవంత్‌ను కలవడంపై ఆసక్తి నెలకొంది. వారు పార్టీ మారుతున్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీనిపై తెలంగాణ భవన్ లో బుధవారం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టత ఇచ్చారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని.. కేసీఆర్ వెంటే ఉంటామని చెప్పారు. ప్రొటోకాల్ కోసం, తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసమే సీఎం రేవంత్‌ని కలిసినట్టు వివరణ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడిగా మీడియా సమావేశంలో వెల్లడించారు. తమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంతో పూర్తి విశ్వాసంతో పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ గడ్డ అని, ఆ నమ్మకంతోనే 10 స్థానాల్లో 7 చోట్ల బీఆర్ఎస్‌ను గెలిపించారని ఆమె అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ఆమె అన్నారు. రాజకీయ దురుద్దేశంతో కొంతమంది ప్రచారం చేస్తున్నారని ఆమె ఖండించారు. మా పార్టీ నాయకత్వానికి మా మీద ఎలాంటి అపనమ్మకం లేదు. కానీ గందరగోళం సృష్టించాలనే ప్రయత్నంతో ఈ ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధిష్ఠానానికి నలుగురు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వబోతున్నారని వార్తలు వస్తున్నాయి. అలాంటిదేమీ లేదు. ఎవరికీ వివరణ ఇవ్వడంలేదు. మాపై పార్టీకి నమ్మకం. మాకు కూడా పార్టీపై నమ్మకం, గౌరవం ఉన్నాయని సునీతా లక్ష్మా రెడ్డి తెలిపారు. ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నాను. ఎవరికీ వివరణ ఇవ్వడానికి రాలేదు. ప్రజల్లో ఒక గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మా నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఎలాంటి గందరగోళానికి గురికావొద్దు. దురుద్దేశంతో లేనిపోని మాటలు చెప్తున్నారు. అప్రతిష్ఠపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. సీఎం గారితో నిన్న ప్రొటోకాల్, మాకు ఎస్కార్ట్, పైలెటింగ్ ఇవ్వడంలేదని చెప్పాం. అదేవిధంగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎంతో మాట్లాడాం అని సునీతా లక్ష్మారెడ్డి వివరించారు. 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని, తామే చేర్చుకోవడానికి సిద్ధంగా లేమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించిన నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారుతున్నారంటూ పార్టీ వర్గాల్లో ప్రచారం జోరుగా సాగిన విషయం తెలిసిందే.

# ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

చాటిచెప్పిన సందర్భం సింహ గర్జన' అన్నారు. 2001లో ఉద్యమానికి ఊపిరిపోసినా.. 2006లో మళ్లీ పునర్జన్మనిచ్చినా ఇదే కరీంనగర్ గడ్డపై ఆ నాడు 2లక్షల ఓట్ల మెజారిటీతో కేసీఆర్‌ను ఉప ఎన్నికల్లో గెలిపించింది. మళ్లీ దేశానికి బలంగా తెలం గాణ కావాలని చెప్పింది కరీంనగర్ గడ్డ గొప్పతనమే. 2009లో ఆశలు లేవు.. అయిపోయింది టీఆర్ఎస్ పరిస్థితి.. 45 సీట్లలో పోటీ చేస్తే పది సీట్లే గెలిచింది.. అయిపోయింది కేసీఆర్, టీఆర్ఎస్ పని.. తెలంగాణ రాష్ట్రం ఇక రాదు అనే పరిస్థితుల్లో మరోసారి అక్కున చేర్చుకొని గుండెల్లో పెట్టుకొని 2009 నవంబర్ 29న అల్గునూర్‌లో అగ్గి అంటించింది ఇదే కరీంనగర్ గడ్డ అనేమాట మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. కరీంనగర్ నిరాహార దీక్షలో అల్గునూర్‌లో ఆయన అరెస్టు కాగానే తెలంగాణ అంతా అగ్గి అంటుకున్న విషయం మీ అందరికీ తెలుసు. మొన్న జరిగిన ఎన్నిక డిసెంబర్ 3న వచ్చిన ఫలితం.. హతాశయులయ్యే పరిస్థితి కాదు. ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునేంత బాధాకరమైన ఫలితం కాదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా భావోద్వేగంతో ఉంటరు. ఉద్యమ పార్టీగా.. ఉద్యమంలో మొదటి నుంచి ఉన్న తమ్ముళ్లు.. తర్వాత వచ్చిన తమ్ముళ్లకు తెలంగాణతో, కేసీఆర్, పార్టీతో భావోద్వేగపూరిత అనుబంధం ఉంటుంది. కొందరిని చూసిన ప్రజలను మోసం చేసిన నాయకులను చూశాం కానీ.. నాయకులను మోసం చేసిన ప్రజలను చూడలేదు అని కొందరు పోస్టులు పెట్టారు. నేను మిమ్మల్ని చేతులెత్తి వేడుకుంటున్నా.. ఇలాంటి భావోద్వేగపూరిత మాటలు ప్రజలను కించపరిచేలా మాట్లాడడం సరికాదు. ఎందుకంటే అదే ప్రజలు మనకు అండగా నిలబడ్డరు. అదే ప్రజలు తెలంగాణ ఉద్యమంలో ఏం లేని నాడు.. 2001లో కేసీఆర్ బయలుదేరిన నాడు.. మజిల్ పవర్ లేదు.. మనీ పవర్ లేదు. మీడియా పవర్ లేదు. ప్రత్యర్థులకు కొదవ లేదు. ఏం లేనినాడు కూడా కేసీఆర్‌ను ఎత్తిన పెట్టుకున్నది.. గుండెల్లో పెట్టుకున్నది అదే ప్రజలు.. నడిపించింది అదే ప్రజలని మరిచిపోవద్దు. ఒక్కసారి 1.85శాతం తేడాతో మనపై చిన్నపాటి అలకచూపెడితే దానికి ప్రజలను నిందించడం సోషల్ మీడియాలో మంచిది కాదు. ఇలాంటి పనులు చేయొద్దు' అంటూ సూచించారు. తెలంగాణ ప్రజల మనసు మళ్లీ తిరిగి ఎట్ల గెలుచుకుందాం.. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఎట్లా జెండా పాతుదాం.. మళ్లీ ఎట్ల గులాబీ జెండా ఎగురవేద్దామనే దిశగా ఆలోచిద్దాం పొరపాటున కూడా ప్రజలను నిందించే విధంగా, ప్రజల తీర్పును అవమానించేలా మాట్లాడొద్దు. గెలుపుతోని పొంగిపోవద్దు.. ఓడిపోతే కుంగిపోవద్దని మన నాయకుడు కేసీఆర్ చెబుతారు. ఉద్యమం ప్రారంభమైన కొత్తలో రసమయి బాలకిషన్, గోరటి వెంకన్న, వరంగల్ శీనులాంటి వారితో కూర్చొని పాటలు రాసేది. కేసీఆర్ ఆ నాడే పిడికిలి బిగించి.. కవులు, కళాకారులతో పాటలు రాయించి.. స్వయంగా కూర్చోని ఈ పాటలకు మెరుగులుదిద్దిన పరిస్థితి' అని కేటీఆర్ గుర్తు చేశారు.

## గణతంత్ర వేడుకలకు ఇద్దరు తెలంగాణ మహిళలు

నుంచి ఇద్దరు మహిళలు రిపబ్లిక్ డే వేడుకలకు హాజరు అవుతారు. వారిలో ఒకరు స్వీపర్ నారాయణమ్మ కాగా మరొకరు మొబైల్ షీ టాయిలెట్ నిర్వాహకురాలు నాగలక్ష్మి. వీరిద్దరిని రిపబ్లిక్ డే వేడుకల కోసం జీహెచ్ఎంసీ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా ఢిల్లీ పంపించారు. నారాయణమ్మ స్వస్థలం రంగారెడ్డి జిల్లా యాచారం. గత 22 ఏళ్లుగా గ్రేటర్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. బంజారాహిల్స్ కాలనీల్లో నిత్యం రోడ్లను ఊడుస్తుంటారు. సమయం దొరికితే చాలు భజన, భక్తి కార్యక్రమాలకు హాజరవుతారు. జానపద గీతం, రామాయణ, భారతాలను పాటలుగా పాడతారు. వేమన పద్యాల నుంచి సంస్కృత పద్యాలు చెబుతారు. నారాయణమ్మ గాత్రం విని ఎవరైనా ఫిదా కావాల్సిందే. అలాంటి నారాయణమ్మ ఈ సారి రిపబ్లిక్ డే వేడుకల్లో తెలంగాణ ప్రతినిధిగా హాజరవుతారు. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన నాగలక్ష్మి. ఈమె రెండు డిగ్రీలు చేశారు. గత ఐదేళ్ల నుంచి కోదాడలో మొబైల్ టాయిలెట్ నిర్వాహకురాలిగా సేవలు అందిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 8.30 గంటలకు ఆటోకు బిగించిన టాయిలెట్‌ను ఊరంతా తిప్పుతారు. గుడి వద్ద, బస్టాండ్ దగ్గర, మార్కెట్ వద్ద మొబైల్ టాయిలెట్ ఉంచుతారు. మొబైల్ టాయిలెట్ వాడుకున్న వారి నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోరు. ఉచితంగా సేవ అందిస్తున్నారు. రిపబ్లిక్ డే వేడుకలకు ఐదుగురు మహిళా సర్పంచ్‌లకు కూడా ఆహ్వానం వచ్చింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఐదుగురికి పిలుపు వచ్చింది. ఖమ్మం జిల్లాకు చెందిన పాపిశెట్టి శైలజ, ములుగుకు చెందిన ఎం అనితారాణి, నాగర్ కర్నూలుకు చెందిన పి సురేఖ, సంగారెడ్డికి చెందిన బక్క రమాదేవి, వికారాబాద్‌కు చెందిన కాంతి లక్ష్మి ఉన్నారు. వీరంతా తమ భర్తలతో కలిసి వేడుకలకు రావాలని ఆహ్వానించారు.

# త్వరలోనే యూనివర్సిటీలకు కొత్త విసిలు

.సుగమమైంది. నియామకాలకు సంబంధించిన దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి జనవరి 23న సంతకం చేశారని సమాచారం. ఈ ఫైల్ విద్యాశాఖకు చేరడంతో.. ఒకట్రెండు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఆసక్తి, సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. అభ్యర్థుల నుంచి వచ్చిన దరఖాస్తులను సెర్చ్ కమిటీ పరిశీలనకు పంపిస్తారు. ఈ సెర్చ్ కమిటీ ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లను ఎంపికచేసి ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గవర్నర్‌కు పంపిస్తుంది. గవర్నర్ ఆమోదించిన తర్వాత.. వీసీల నియామకాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడుతాయి. మే నెలాఖరు నాటికి ఈ ప్రక్రియంతా పూర్తిచేసి.. పాత వీసీలు వైదొలగగానే కొత్త వీసీలు బాధ్యతలు చేపట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, జేఎన్టీయూ యూనివర్సిటీ, జేఎన్ఎఫ్ఏయూ వర్సిటీల వీసీల పదవీ కాలం ఈ ఏడాది మే నెలతో ముగియనుంది. ఇక జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి పదవి కాలం ముగియగా, ప్రస్తుతం ఇన్‌చార్జ్ వీసీ కొసాగుతున్నారు. ఇక హార్టికల్చర్, వెటర్నరీ వర్సిటీ వీసీల కాలపరిమితి జనవరితో ముగియ నుంది. బాసర ఆర్జీయూకేటీకి ఇన్‌చార్జీ వీసీ కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ రవీందర్ గుప్తా గతేడాది జూన్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన సంగతి తెలిసిందే. ఈ కారణంగా ఆయనను పదవి నుంచి తప్పించారు. దీంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. ప్రస్తుతం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఇన్‌చార్జీ వీసీగా వ్యవహరిస్తున్నారు. అటవీ విశ్వవిద్యాలయం, మహిళా వర్సిటీ(కోఠి)లు ఇటీవలే ఏర్పడటంతో వీటికి కొత్తగా వీసీలను నియమించాల్సి ఉంది. అయితే ఈ రెండింటికి సెర్చ్ కమిటీతో నిమిత్తం లేకుండానే వీసీలను నియమించే వెసులుబాటు ఉన్నది.వీసీల ఎంపిక ప్రక్రియను సెర్చ్ కమిటీలు చేపడుతాయి. యూజీసీ నిబంధనల ప్రకారం ఒక్కో వర్సిటీకి ముగ్గురితో సెర్చ్ కమిటీ ఏర్పడుతుంది. వీటిని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీచేస్తుంది. ప్రభుత్వ నామిని, యూజీసీ చైర్మన్ నామిని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) నామినీలతో ఈ సెర్చ్ కమిటీ ఏర్పడుతుంది. ఈ కమిటీ సమావేశమై అందరి బయోడేటాలను పరిశీలించి, ముగ్గురు పేర్లను వీసీగా నియమించేందుకు సూచిస్తారు. కనీసం ప్రొఫెసర్ 10 సంవత్సరాలుగా పనిచేసి ఉండాలి. లేదా పరిశోధన, అకడమిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పదేండ్ల అనుభవం కలిగి ఉండాలి. వీసీని మూడేండ్ల కాల పరిమితికి నియమిస్తారు. కాల పరిమితి ముగియగానే వైదొలగాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని 15 విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీకి తలపెట్టిన 'ది తెలంగాణ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు'ను కాంగ్రెస్ ప్రభుత్వం ఉపసంహరించుకోనుంది. పాత పద్ధతిలోనే వర్సిటీ రిక్రూట్‌మెంట్లు నిర్వహించాలని నిర్ణయించింది. ఏ యూనివర్సిటీ పరిధిలోని పోస్టులను ఆయా వర్సిటీలే నోటిఫికేషన్లు జారీచేసి, భర్తీచేస్తాయి. ఆయా పోస్టుల భర్తీకి ఎలాంటి స్క్రీనింగ్ టెస్ట్ ఉండదు. సర్టిఫికెట్ల పరిశీలన, ఇంటర్వ్యూ విధానంలో నియామకాలను పూర్తిచేస్తారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లు ఉపసంహ రణకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు. దీంతో ఈ బిల్లు ఉపసంహరణకు రాజ్‌భవన్‌తో సీఎంవో, విద్యాశాఖ వర్గాలు సంప్రదింపులు జరుపుతున్నాయి.

# భారతరత్న అవార్డుల్లో రాజకీయం




మరణంతో దేశం గొప్ప మేధావిని కోల్పోయింది. ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకు న్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి చెప్పుకోక తప్పదు. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగినవారు బహు అరుదుగా ఉంటారని పివి తనరాజకీయ జీవితంలో నిరూపించారు. అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా బహు అరుదు. ఓ మహాను భావుడు రాకుంటే భారత ఆర్థికస్థితి ఏమయ్యేదో అన్న ఆలోచన లేకుండా అలాంటి మహానుభావుడు పివి రూపంలో భారతదేశానికి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. కానీ అంతటి మహోన్నతుడిని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. పదేళ్ల కాంగ్రెస్ యూపిఎ ప్రభుత్వంలో పివిని పూర్తిగా విస్మరించారు. అంతేకాదు అవమానించారు. తరవాత వచ్చిన మోడీ ప్రభుత్వం కూడా పివిని విస్మరించింది. ఆయనకు భారతరత్నను ప్రకటించకుండా ఇంకా అవమానిస్తూనే ఉన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. తాజాగా దివంగత నేత, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ (1924-1988)ను దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న వరించింది. కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడంలో ఎవ్వరికీ అభ్యంతరం లేదు. కానీ దేశాన్ని ఆర్థికంగా విముక్తం చేసిన అపరచాణక్యుడిగా పేరు గడించిన పివిని విస్మరించడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇకపోతే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం కర్పూరీ ఠాకూర్ చేసిన కృషికి గుర్తుగా ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఆయన శత జయంతి వేళ దేశ అత్యున్నత పురస్కారానికి ఆయనను ఎంపిక చేస్తూ రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. బీహార్‌లో కులగణన వ్యవహారం తెరపైకి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పకతప్పదు. 1970వ దశకంలో రెండుసార్లు బీహార్ సీఎంగా పనిచేసిన కర్పూరీ ఠాకూర్.. జన నాయక్ గా గుర్తింపుపొందారు. రాజకీయంగా అగ్రకులాలు ఆధిపత్యం వహించే బీహార్‌లో ఓబీసీల రాజకీయాలకు ఆయన నాంది పలికారు. మొదటిసారిగా రెండుసార్లు ముఖ్యమంత్రి అయిన కాంగ్రెస్ యేతర సోషలిస్టు నాయకుడు కూడా కర్పూరి ఠాకూరే కావడం విశేషం. భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న గ్రహీతల్లో ఠాకూర్ 49వ వ్యక్తి. చివరిసారిగా కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి, దివంగత ప్రణబ్ ముఖర్జీకి 2019లో ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ప్రణబ్ కూడా పివి మంత్రివర్గంలో పనిచేసిన మంత్రేనని గుర్తించాలి. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి, సమానత్వం, సాధికారత కోసం కర్పూరి ఠాకూర్ తిరుగులేని నిబద్ధతతో పనిచేశారని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని, విజనరీ నాయకత్వం ద్వారా దేశ సామాజిక-రాజకీయ నిర్మాణంలో ఆయన చెరగని ముద్ర వేశారని అన్నారు. సామాజిక న్యాయం అనే పదానికి చిహ్నంగా నిలిచారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. ర్పూరి ఠాకూర్ 1924, జనవరి 24న నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గంలో జన్మించారు. ఆయన తండ్రి సన్నకారు రైతుగా ఉండేవారు. యుక్త వయసులో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. 1942-1945 మధ్య క్విట్ ఇండియా ఉద్యమంలో 26 నెలల పాటు జైలు జీవితం గడిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఉపాధ్యాయుడిగా పనిచేశారు. 1952లో తొలిసారిగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తేజ్‌పూర్ నియోజకవర్గం నుంచి సోషలిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. 1967-68 మధ్య రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా సేవలందించారు. ఠాకూర్ తన రాజకీయ జీవితంలో అనేక మైలురాళ్లను అధిగమించారు. ముఖ్యమంత్రి కాకముందు ఉప ముఖ్యమంత్రిగా, విద్యాశాఖా మంత్రిగా పనిచేశారు. 1970లో మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. అంతేకాదు మద్యపాన నిషేధిస్తూ బీహార్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించారు. అంతేకాకుండా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ.. పాఠశాలలు, కళాశాలలను స్థాపించడంలో ముఖ్యపాత్ర పోషించారు. బీహార్‌లో అభివృద్ధి చెందని ప్రాంతాలు, అట్టడుగు ప్రజలకు విద్య అందుబాటులోకి వచ్చేలా చేశారు. సోషలిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించిన రామ్ మనోహర్ లోహియా వంటి వ్యక్తుల నుంచి కర్పూరి ఠాకూర్ స్ఫూర్తి పొందారు. 1990 మండల్ కమిషన్‌కు ముందుగానే 1977లో ముంగేరి లాల్ కమిషన్ నివేదిక మేరకు ముస్లింలలోని బలహీన వర్గాలతో సహా వెనుకబడిన తరగతుల వారి కోసం రిజర్వేషన్లు అమలు చేశారు. ఠాకూర్ బీహార్ విద్యా మంత్రిగా ఉన్నప్పుడు మెట్రిక్యులేషన్ స్థాయిలో ఇంగ్లిష్‌ను తప్పనిసరి స్జబెక్ట్ నుంచి తొలగించారు. విద్యాపరంగా వెనుకబడినవారిని ప్రోత్సహిస్తూ, ఉన్నత విద్యను అభ్యసించేలా ఆయన కృషి చేశారు. కర్పూరీ ఠాకూర్ విధానాలు ఇప్పటికి బీహార్‌లో కనిపిస్తాయి. బీహార్‌లో ఓబీసీ రాజకీయాలకు పునాది వేసిన వారిలో కర్పూరి ఠాకూర్ ప్రథములు. జయప్రకాశ్ నారాయణ్ ఇచ్చిన పిలుపుతో ఎంతో మంది ఉద్యమంలోకి రాగా.. అలా వచ్చిన వారిలో లాలూప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్, రాంవిలాస్ పాశ్వాన్ వంటి నేతలకు ఠాకూర్ రాజకీయ గురువు. గొప్ప రాజనీతిజ్ఞుడిగా గుర్తింపు పొందిన కర్పూరి ఠాకూర్ 1988, ఫిబ్రవరి 17న తుదిశ్వాస విడిచారు.

## ఇండియా కూటమిలో లుకలుకలు

వెళ్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 42 సీట్లకు సంబంధించి కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే పొత్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ తో కలిసి కాకుండా ఈ సారికి ఒంటరిగానే ఎన్నికల బరిలో పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి తనకు సమాచారం లేదని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కాగా.. మమతా బెనర్జీపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె అవకాశవాది అని విమర్శించారు. దీదీ సహకారం లేకుండానే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని ఆయన కోరారు. అధిర్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో గందరగోళం నెలకొంది. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ కేవలం రెండు సీట్లు మాత్రమే ఆఫర్ చేశారని, సీట్ల కోసం కాంగ్రెస్ వెంపర్లాడదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## జ్ఞానవాపి మసీదు సర్వే నివేదికపై కీలక ఆదేశాలు



ప్రకారం కోర్టు ఉత్తర్వు సాయంత్రానికి అందుతుంది. అనంతరం సంబంధిత పార్టీలు కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలి. సర్వే నివేదికను ఫోటోకాపీ తీసి వారికి అందిస్తారు. జ్ఞానవాసి కేసులో ఏఎస్ఐ నివేదక కీలకం కానుంది. హిందూ ఆలయంపై మసీదు కట్టారని హిందూ వర్గాల వాదనగా ఉంది. దీనిని ముస్లిం వర్గాలు తోసిపుచ్చుతున్నాయి. వాజుఖానా ప్రాంతంలో ఒక శివలింగం దొరికిందని, గతంలో ఇక్కడ దేవాలయం ఉందనడానికి ఇది నిదర్శనమని హిందూ వర్గం వాదిస్తుండగా, అది శివలింగం కాదని, ఫౌంటైన్ అని మసీదు కమిటీ వాదనగా ఉంది. దీనిపై జ్ఞానవాపి మసీదు ఆవరణలో గత ఆగస్టు 4న ఏఎస్ఐ సర్వే నిర్వహించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీల్ వేసిన వాజుఖానా ఏరియా మినహా మిగతా ప్రాంతంలో ఏఎస్ఐ సర్వే సాగింది

## చాయ్ బిస్కెట్స్ కోసమా! ఈ సమావేశం?

### కేసముద్రం మండల సర్వ సభ్య సమావేశంలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసహనం



**కేసముద్రం జనవరి 24 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలంలో ఎంపీపీ చంద్రమోహన్ అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశానికి ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే మురళి నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు గైర్హాజరు అవటాన్ని ఎమ్మెల్యే ఖండించారు. గ్రామాలలో అధికారులు ప్రజల సమస్యలు తీర్చక పోవటం వల్ల మండల స్థాయికి వస్తారని, ఇక్కడ కూడా మీరు స్పందించకపోవడం వల్ల సమస్యలు అలాగే ఉంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశం నివేదికలు చదవటానికి మాత్రమే కాదని, ప్రజా సమస్యలు చర్చించి పరిష్కరించటానికి అని పేర్కొన్నారు. చాయ్ బిస్కెట్స్ కోసం ఈ సమావేశం కాదు అని, మరలా ఇది పునరావృతం అయితే సహించేది లేదన్నారు. ఈ సమావేశం లో. జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కో ఆప్షన్ నజు, స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, ఎంపీటీసీ ఆగే మంజుల వెంకన్న, అధికారులు ఎంపీడీవో ఎమ్మార్వో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ షాపు..

### కలెక్టర్‌కు ఎక్సైజ్ సూపర్డెంట్‌కు ఫిర్యాదు..




**పరకాల జనవరి 24 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రం లోని భూపాలపల్లి మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శివ మద్యం దుకాణం గెజిట్ నెంబర్ 35 ద్వారా మద్యం దుకాణం 50 మీటర్ల లోపు నిబంధనలకు విరుద్ధంగా కనకదుర్గమ్మ గుడి మరియు వివిధ విద్యాసంస్థలు డిగ్రీ అండ్ పీజీ ఇంటర్ స్కూల్స్ పక్కన వైన్ షాపు ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి శివ వైన్స్ షాపు అక్కడినుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ మరియు ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఎక్సైజ్ సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో భూపాలపల్లి రోడ్డులో ఉండబడిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం మరియు అతి సమీపంలో ఇంటర్ డిగ్రీ పీజీ మరియు హై స్కూల్స్ గతంలోనే ఉన్నవి కనకదుర్గమ్మ ఆలయానికి నిత్యం చుట్టుపక్కల ప్రాంతంలో నుండి ప్రజలు ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తుంటారు అలాగే పాఠశాలకు వచ్చిపోయే విద్యార్థిని విద్యార్థులకు వస్తుండగా నడిరోడ్డుపై బైకులు కార్లు నిలిపి రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ప్రజలతో అసభ్యకరంగా మాట్లాడుతూ తాగిన మైకంలో గొడవలకు దిగుతున్నారు .పక్కనే గుడి పాఠశాలలో ఉన్న ఏరియాలో 50 మీటర్ల లోపు పరిధిలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం శివ వైన్స్ డిజిట్ నెంబర్ 35 ద్వారా ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ వైన్స్ షాపు నిబంధాలకు విరుద్ధంగా ఉంది ఇలాంటి చోట మద్యం దుకాణం ఉండడం వల్ల నడిరోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ జామై వాహనదారులు ప్రజలతో విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతున్న విధానాన్ని మరియు కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తూ వెళ్తున్న భక్తులకు చేదు అనుభవం ఎదురవుతుందని అన్నారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన శివ వైన్స్ షాపు తొలగించాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ఎమ్మెస్ ఎఫ్ పట్టణ అధ్యక్షులు బొచ్చు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ..

# నినాదం ఎఫెక్ట్...

- అవినీతి మత్తు డాక్టర్ పై విచారణ
- మంథని మాతాశిశు ఆసుపత్రిపై ఉన్నతాధికారుల దృష్టి
- ఇద్దరు వైద్యాధికారులతో ప్రత్యేక కమిటి
- విచారణాధికారులకు మరో బాధితుని ఫిర్యాధు
- నినాదం కథనంతో కదిలిన జిల్లా యత్రాంగం




నినాదం
NINADAM TELANGANA - 21 Jan 2024 - Page 11
నినాదం 11
గాణ వార్తలు
అనస్తీషియా వైద్యుడు... అడ్డగోలు వసూలు

**మంథని జనవరి 24(నినాదం న్యూస్):** 'అనస్తీయా వైద్యుని అడ్డగోలు వసూలు' శీర్షికన నినాదం ప్రధాన సంచికలో ఈనెల 20 న ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది.ఈమేరకు బుధవారం జిల్లా ఉన్నతాధికారులు ఇద్దరు సభ్యులతో కూడిన ప్రత్యేక విచారణ కమిటీ వేసారు. మంథని మాతాశుశు ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహించే అనస్తియా వైధ్యుడు మోహన్ రావు రోగులనుండి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అనేక ఆరోపనలున్నాయి. ఈ క్రమంలో నినాదం ప్రచురించిన వార్తా కథనానికి స్పందించిన జిల్లా బాధ్యులు శౌరయ్య,రామ్మూర్తి అను ఇద్దరు అధికారులతో ప్రత్యేక విచారణ కమిటీని నియమించారు. సదరు కమిటీ బుధవారం బాధితులనుండి వివరాలు సేకరిస్తూ విచారణ జరుపు తుండగా మరో తాజా బాధితుడైన బండారు సమ్మయ్య సదరు కమిటీ సభ్యులకు లిఖితపూర్వకంగా మరో ఫిర్యాధు చేసాడు. ఈ సందర్భంగా విచారణ అధికారులు మాట్లాడుతూ డీఎంహెచ్వో ఆదేశాల మేరకు విచారణ జరిపామని, ఎట్టి పరిస్థితుల్లో పేదవాళ్లకు ఉచితంగా అందే వైద్యం విషయంలో ఆటంకాలు సృష్టిస్తే సహించేది లేదన్నారు. ప్రజలు సైతం వైద్యాన్ని ఉచితంగా వినియోగించుకోవాలే తప్ప, ఎటువంటి డబ్బులు చెల్లించరాదని సూచించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినట్లయితే తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేయాలని వారు తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి వైద్యులు మోహన్ రావు పై జరిపిన విచారణను పెద్దపల్లి డిఎంహెచ్వో కు రిఫర్ చేశామని వారు తెలిపారు.

# నినాదం ఆర్టీసీ కథనంపై స్పందన

- పార్కింగ్ చార్జీల అధిక రేట్లపై కాంట్రాక్టర్కు మందలింపు
- అక్రమంగా ఆక్రమించిన టీ స్టాల్ ను తొలగించిన ఆర్టీసీ అధికారులు
- ఆర్టీసీ ఆవరణలో మరిన్ని షాపులపై హెచ్చరికలు



**వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 24 (నినాదం న్యూస్)** ఈనెల 21 న నినాదం దినపత్రిక ప్రధాన సంచికలో 'అధికారిక లోపం ఆర్టీసీ ఆదాయానికి శాపం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు ఆర్టీసీ ఆవరణలో అక్రమంగా ఏర్పాటుచేసుకున్న పలు షాపుల్ని తొలగించారు. అదేవిధంగా అధిక ధరలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ షాపుకు టెండర్లు వేస్తే అదే షాపులో ఆవస్తువులనే అమ్ముకోవాలని అన్నారు. బస్టాండ్ ఆవరణలో వివిధ షాపుల యాజమాన్యులు ఇష్టానుసారంగా ఇష్టమొచ్చిన వస్తువులుఅమ్ముకుంటున్నారని ప్రజాపాలనలో కలెక్టర్కు విన్నవించడం పట్ల దీనిపై ఆర్టీసీ అధికారులు స్పందిస్తూ ఫిర్యాదులు వచ్చిన వెంటనే చర్యలు తప్పవని హెచ్చరించారు.


నినాదం
NINADAM TELANGANA - 22 Jan 2024 - Page 1
అధికారికలోపం...
ఆర్టీసి
ఆదాయానికి శాపం

# ప్రత్యేకహోదాతోనే ఎపికి మనుగడ

**విశాఖపట్టణం:** మూడు రోజుల కిందట సీఎం జగన్ పై విమర్శలు చేస్తూ జగన్ రెడ్డి అని సంబోధించిన షర్మిలను.. ఆమె బంధువు వైవీ సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖలో మాట్లాడిన షర్మిల.. జగనన్న గారు అని సంబోధిస్తూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ఇద్దరి కారణంగానే ప్రత్యేక హోదా దక్కలేదన్నారు. వీరు బిజెపికి లొంగిపోయి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార వైఎస్ఆర్ సీపీతోపాటు తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీపై విమర్శలు గుప్పించారు. ఏపీలో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో వైసీపీ, టీడీపీ కుమ్మక్కయ్యాయని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు వి కనిపించే పొత్తులు అని, వైసీపీ అధినేత సీఎం జగన్‌వి కనిపించని పొత్తులు అని విరుచుకు పడ్డారు. విశాఖపట్టణం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ఏపీ సీఎం జగన్‌పై షర్మిల మరోసారి విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల్లో తమ పార్టీ ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పారని షర్మిల గుర్తుచేశారు. దాంతో ప్రజలు 22 మంది ఎంపీలను గెలిపించారని వివరించారు. ప్రత్యేక హోదా ఏదీ అని అడిగారు. లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ ఎంపీలు గెలిచిన వెంటనే సీఎం జగన్ ఆ విషయం మరచి పోయారని మండిపడ్డారు. రాష్ట్రానికి హోదా కోసం ఒక్కరోజు కూడా ఉద్యమించ లేదని స్పష్టంచేశారు. ఉత్తరాంధ్రను వైసీపీ, తెలుగుదేశం పార్టీ రెండు మోసం చేశాయని వివరించారు. ఉత్తరాంధ్రలో ఉన్న కంపెనీలను ప్రైవేట్‌కి అప్పగిస్తున్నారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. గంగవరం పోర్టును అదానీకి తక్కువ ధరకు విక్రయించారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ఇందిరమ్మ హయాంలో ఏర్పడిందని గుర్తుచేశారు. వైఎస్సార్ హయాంలో 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగిందని పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం కుట్రలో భాగం అని షర్మిల ధ్వజమెత్తారు. నష్టాలు అని చెప్పి 30 వేల మంది కార్మికులను రోడ్డున పడేశారని మండిపడ్డారు. విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టు పత్తా లేకుండా పోయిందని షర్మిల విమర్శించారు. బీజేపీ తొత్తులుగా వైసీపీ, టీడీపీ ఉన్నాయని షర్మిల విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇలా ఎప్పుడూ జరగలేదన్నారు. అసలు సిఎంను కలిసే అవకాశం మంత్రులు, ఎంపిలకే లేదన్నారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందంటూ, దీనికి కారణం జగనన్న గారు కాదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రత్యేక హోదా కోసం జగనన్న గారు ఎన్నో మాటలు చెప్పారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ప్రత్యేక హోదా కోసం మూకమ్మడిగా రాజీనామాలు చేద్దామని జగనన్న గారు చెప్పారని, 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తామని చెప్పిన జగనన్న గారు ఎందుకు ఆ మాట నిలబెట్టుకోలేకపోయారని షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో స్పెషల్ స్టేటస్ నినాదంగా ఎత్తుకొని జగనన్న గారు పోటీ చేశారని షర్మిల పేర్కొన్నారు. జగనన్న గారు చెప్పిన ఈ మాటలన్నీ అవాస్తవమా..? అని ఆమె ప్రశ్నించారు. ఒక్కసారి కూడా బిజెపిని స్పెషల్ స్టేటస్ కోసం జగనన్న గారు ప్రశ్నించలేదని షర్మిల ఆరోపించారు. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజీ కూడా లేకుండా పోయిందని షర్మిల విమర్శించారు. అధికార, ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆంధ్ర రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపించారు. బీజేపీతో టీడీపీ, వైసీపీ కుమ్మక్కయ్యాయన్నారు. బీజేపీతో చంద్రబాబువి బయటకు కనిపించే పొత్తులని, వైసీపీవి కనిపించని పొత్తులన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అధికార ప్రతిపక్షాలు రెండు మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని కంపెనీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నారన్నారు. గంగవరం పోర్టును 600 కోట్లకు అదానీకి అమ్మేశారన్నారు. 30 ఏళ్ల లీజు తర్వాత గంగవరం పోర్ట్ ప్రభుత్వ పరం కావాల్సి ఉందని, కానీ ప్రభుత్వం ఆదానికి అమ్ముతోందని ఆరోపించారు. నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ వాటా 10 శాతం తక్కువకు అమ్మేశారని విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడం ఒక కుట్ర అని షర్మిల ఆరోపించారు. ఇందిరమ్మ హయాంలో ఏర్పడిన విశాఖ స్టీల్ ను అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దీన్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన స్టీల్ ప్లాంట్ ను ఏడు మిలియన్ టన్నుల ఉత్పత్తి కి పెంచారని వెల్లడించారు. నష్టాల సాకు చూపి ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, ఇది తగదన్నారు. విశాఖకి రైల్వే జోన్ , ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, బిజెపి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే విభజన హామీలను అమలు చేయడంతో పాటు స్టీల్ ఎ÷-లాంట్ ను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. బీజేపీకి తొత్తులుగా ఉన్న వైసీపీ, టీడీపీ లను ఓడగొట్టాలని, అంతవరకు క్యాడర్ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. షర్మిల పర్యటన సందర్భంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్యకర్తల కోలాహలం కనిపించింది. సుమారు 10 ఏళ్ల తర్వాత భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పార్టీ సమావేశానికి హాజరయ్యారు. వివిధ పార్టీలకు చెందిన సుమారు వందమంది నాయకులు కార్యకర్తలు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో వైసీపీకి చెందిన కొయ్యి ప్రసాద్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ఉన్నారు. షర్మిల ప్రసంగిస్తున్న సేపు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈలలు వేస్తూ సందడి చేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఓపి కౌంటర్లు పెంచాలి

- ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్):** సంగారెడ్డి లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్,జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు వెటర్నరీ వార్డ్, ఎస్ ఎన్ సి యు (నవజాత శిశు) వార్డ్, ఓ పి,గైనిక్, లేబర్ రూమ్, ఎల్ డి ఆర్ గదులను, ఆపరేషన్ థియేటర్లను పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలు, ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ ను పరిశీలించారు. ఆయా వార్డులలో పేషంట్లతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, ఇస్తున్న మందులు తదితరాలపై ఆరా తీశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మెటర్నటి వార్డులో ఆడపిల్లల తల్లులకు కలెక్టర్ ,కమిషనర్ పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఓపి కౌంటర్లను పెంచాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్‌కు సూచించారు. ఆస్పత్రి నిర్వహణ, ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని మెడికల్ కళాశాల ఆవరణలో కమిషనర్, కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వాణి, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, మహిళా శిశు సంక్షేమ అధికారి సంధ్యారాణి, డాక్టర్లు, సిడిపిఓ , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India
ఆంధ్రా Andhra | కార్పొరేషన్ Corporation
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తుర్కయాంజల్ బ్రాంచ్
చిరునామా: 4-105/12/1/బి, సాగర్ రోడ్, తుర్కయాంజల్, రంగారెడ్డి, తెలంగాణ, ఫోన్ నెం. 040-29555594, మెయిల్ ఐడి: ubin0812463@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇనెం. 4-105/12/1/బి, తుర్కయాంజల్ క్రాస్ రోడ్స్, సాగర్ రోడ్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501510 (బ్రాంచ్ యొక్క చిరునామా) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 01.11.2023 ప్రకారము రుణగ్రహీతైన శ్రీ మేకం జంగయ్య & శ్రీ మేకం సుజాత వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 48,56,425.18 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల ఇరవై ఐదు మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే)ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు 24 జనవరి, 2024న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెందవలసిన బకాయి మొత్తము రూ. 49,03,977.18 మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా వనస్థలీపురం, తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద (పూర్వము తొర్రూర్ గ్రామ పంచాయతీ) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, తొర్రూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 413లో గల ప్లాట్ నెం. 38 నందు 200 చ॥గ॥ల విస్తీర్ణము లేదా 167.22 చ॥మీ॥లకు సమానమైన స్థలంలో నిర్మించిన నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 43, దక్షిణం: 25'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 37, పడమర: ప్లాట్ నెం. 39.

తేది: 24.01.2024, ప్రదేశం: తుర్కయాంజల్, సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్-05172)
2వ అంతస్తు, టీఎస్ఆర్టీసి బిల్డింగ్ కమ్యూటర్స్ ఎమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095, ఫోన్: 040-24651352/1325, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

స్వాధీనతా నోటీసు
(రూల్-8 (1)) స్థిరాస్తి కొరకు

1) హెచ్ఎల్ ఖాతా నెం. 36928504996, 2) హెచ్ఎల్ (టాప్అప్): 37846577765
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్-1 (05172), హైదరాబాద్-95 వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది: 29.09.2023తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు/హామీదారులు: 1) శ్రీ మోర వెంకట అప్పా రెడ్డి, తండ్రి: శ్రీ ఎం.ఎస్. తిలక్ రెడ్డి, 2) శ్రీమతి మోర షర్మిళ, భర్త: శ్రీ మోర వెంకట అప్పా రెడ్డి, ఇరువురి నివాసం: 1) ఇంటి నెం. 12-6/41/బి, నంది కాలనీ, దమ్మాయిగూడ, కీసర మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్ -500083. 2) ఇంటి నెం. 1-1-287/39 & 40, స్ట్రీట్ నెం. 4, బాపునగర్, త్యాగరాయ జ్ఞాన సభ దగ్గర, చిక్కడపల్లి, హైదరాబాద్-500020, 3) ఎస్.వి. గ్లోబల్ లాజిస్టిక్ లిమిటెడ్, ఇంటి నెం. 1-8-506/55/ఎ, ప్రకాష్ నగర్, సబ్ రిజిస్ట్రార్ రోడ్డు, బేగంపేట్, హైదరాబాద్-500016. 4) స్వతంత్ర నివాస భవనము ప్లాట్ నెం. 41 భాగము (దక్షిణం వైపు), సర్వే నెం. 564, దమ్మాయిగూడ, హెచ్/ఓ. నాగారం గ్రా॥, దమ్మాయిగూడ గ్రా॥ పంచాయతీ, కీసర మం॥, మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, హైదరాబాద్-500083లను నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తం తేది: 29.09.2023 నాటికి రూ. 55,07,906/- (రూపాయలు యాభై ఐదు లక్షల ఏడు వేల తొమ్మిది వందల ఆరు మాత్రమే) నుండి ఒప్పంద రేటు వంతున వడ్డీ, అనుషంగిక ఖర్చులు, చార్జీలు మొ॥గు॥ వాటితో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు/హామీదారులు బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని 19 జనవరి, 2024న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్-1 (05172), హైదరాబాద్-95 వారికి చెందవలసిన రుణ బకాయి మొత్తం తేది: 29.09.2023 నాటికి రూ. 55,07,906/- (రూపాయలు యాభై ఐదు లక్షల ఏడు వేల తొమ్మిది వందల ఆరు మాత్రమే) + 30.09.2023 నుండి దానిపై వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీల క్రింద వర్తించును.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

ఎస్ఆర్ఓ. కీసర వద్ద 1) శ్రీ ఎం.వి. అప్పా రెడ్డి, తండ్రి: లేట్ ఎం.ఎస్. తిలక్ రెడ్డి, 2) శ్రీమతి ఎం. షర్మిళ, భర్త: ఎం.వి. అప్పా రెడ్డి పేర్లపై నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3580/2017, తేది: 07 జూన్, 2017 ప్రకారం మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూడ గ్రామ పంచాయతీ, నాగారం గ్రా॥., హెచ్/ఓ. దమ్మాయిగూడ వద్ద సర్వే నెం. 564లో ప్లాట్ నెం. 41 భాగము (దక్షిణం వైపు)లో 157.00 చ॥గ॥ల విస్తీర్ణము లేదా 131.25 చ॥మీ॥ల స్థలంలో (గ్రౌండ్ ఫ్లోర్‌లో 1200.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కలుపుకొని) నిర్మించబడిన నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 41 భాగము, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 42.

తేది: 19.01.2024, ప్రదేశం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మంత్రి తుమ్మలను కలిసిన ఆంధ్ర పామాయిల్ రైతులు, అధికారులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలో ఆంధ్ర పామాయిల్ రైతులు, వ్యవసాయ అధికారులు తెలంగాణా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిశారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష వైఖరి నిర్ణయాల వల్ల పామాయిల్ రైతాంగానికి అపార నష్టం వస్తుందని రైతులు మంత్రి వద్ద వాపోయారు. ప్రస్తుతం ఉన్న 12వేల చిల్లర ధర గిట్టుబాటు కావడం లేదని లేబర్ కాస్ట్ , ఫెర్టిలైజర్స్ కాస్ట్ అన్ని పెరిగిపోవడంతో కనీసం 18 వేలకు మద్దతు ధర అయితే రైతులకు గిట్టుబాటు అవుతుందన్నారు. కేంద్రం పామాయిల్ ఉత్పత్తుల పై దిగుమతి టాక్స్ తగ్గించడంతో , పామాయిల్ దర కనిష్టానికి పడిపోయిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఒక ఆంధ్ర రాష్ట్రమే కేంద్రంపై పోరాడితే సరిపోదని ఇటు తెలంగాణ, కర్ణాటక కూడా సమిష్టిగా కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి మద్దతు ధర ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు మంత్రి తుమ్మల ను కోరారు. స్పందించిన తుమ్మల ప్రభుత్వంతో మాట్లాడి ఆంధ్ర, కర్ణాటక ప్రభుత్వాలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి మద్దతు ధర వచ్చేలా కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

### నర్సాపూర్ మల్లికార్జున స్వామి జాతరలో

## పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్):** నర్సాపూర్ నియోజకవర్గం, గొల్లపల్లి గ్రామంలో జరిగిన మల్లికార్జున స్వామి జాతర వేడుకలలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు విచ్చేసిన శ్రీశైలం గౌడ్‌ను డప్పు చప్పుళ్లతో ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గొల్లపల్లి మల్లన్న జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నదని, మల్లన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట బిజెపి నేతలు బుచ్చిరెడ్డి, ఆకుల సతీష్, మోతే శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్):** జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనకు జిల్లాస్థాయి ఉన్నత పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాలల (దత్తత) ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలనారు. జిల్లాలో వంద శాతం రిజల్ట్స్ రావాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఫోకస్ చేయాలని తెలిపారు. జిల్లాలో ఒక్కోప్రభుత్వ పాఠశాలకు ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించామని, పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధులను చేయడం, ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగినచర్యలు చేపట్టాలని ప్రత్యేకాది కారులకు సూచించారు. ఆయా అధికారి బాధ్యతగా వ్యవహరించాలని రెగ్యులర్గా సంబంధిత పాఠశాలను సందర్శించి ప్రత్యేక తరగతులు షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయా, టెస్టులు నిర్వహిస్తున్నారా? అన్నది చూడాలని తెలిపారు. చదువు పట్ల పిల్లలను చైతన్యపరిచి ప్రేరణ కల్పించాలన్నారు. 55 రోజుల్లో వారు ఏ విధంగా చదవాలన్న దానిపై సలహాలు సూచనలు చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్ కాల్ చేయాలని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతీసుకొని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేలా సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. షెడ్యూల్ మేరకు ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని, విద్యార్థులతో ప్రణాళికతో చదవడం, రివిజన్ చేయడం, రాస్తూ చదువుకోవడం ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి లింబద్రి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, యం.ఈ.ఓలు, ప్రధానోపాధ్యా యులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

## మీ అందరి దీవెనలు, ఆశీస్సులతోనే అఖండ విజయం సాధించా..

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
- 125 డివిజన్లో 12వ రోజు జోరుగా సాగిన కృతజ్ఞత యాత్ర





**కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్):** తనపై నమ్మకంతో అఖండ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేసేందుకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద చేపట్టిన కృతజ్ఞతయాత్ర 12వ రోజు 125 - గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్, రావి నారాయణరెడ్డి నగర్ 1,2,3,4, ఈస్ట్, వెస్ట్ కాలనీలు, దేవేందర్ నగర్, కట్ట మైసమ్మ బస్తి, పోచమ్మ బస్తి, బండ నవాజ్ బస్తీ, గాలి పోచమ్మ బస్తి, నరసింహ బస్తీ, బతుకమ్మ బండ, కైసర్ నగర్ బస్తీలలో జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరి దీవెనలు, ఆశీస్సులతోనే ఇంతటి అఖండ విజయం సాధించామని ఆ గెలుపులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ కృతజ్ఞత యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. మీరు అందించిన ఈ విజయంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్ బెగ్, రావుల పృథ్వీ, ఇతర సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘం, మహిళా నాయకురాలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి



**మహేశ్వరం, జనవరి 24(నినాదం న్యూస్)** అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ఫలాలు సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం వెల్దండ మండలం గ్రామం హాజీలా పూర్ ఎంపీటీసీ లక్ష్మమ్మ మల్లేష్, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య, సత్తయ్య, లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ, వినతిపత్రం అందజేస్తూ ఘనంగా సత్కరించారు. వినతిపత్రంలో అజిలాపూర్ గేట్ నుండి బైరాపూర్ వరకు బీటి రోడ్డు, అజిలాపూర్ నుండి కుందారం తండా వరకు మట్టి రోడ్డు మరమ్మతు చేపట్టాలని, పోశమ్మ నుండి బంగారి వెంకటమ్మ వరకు సిసి రోడ్డు, పాత బావిని కూల్చేయడం ఎస్.కె షాకీర్ ఇంటి నుండి సాయి రెడ్డి ఇంటి వరకు సిసి రోడ్డు, ఆంజనేయుల స్వామి ఆలయము నుండి పలస మల్లయ్య ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రజల అవసరాల కొరకు 11 కెవి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చిన్నచిన్న 2 ట్రాన్స్ఫోర్ట్ బుడ్లు నిర్మాణం అభివృద్ధి పనులు నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, జంగారెడ్డి, జహంగీర్, మల్లేష్ యాదవ్, సత్తయ్య, జంగయ్య, బి. జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# చదువే ధైర్యం.. చదువే శక్తి

- బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్):** ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం స్థానిక టీఎన్జీవో భవన్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 20 బీసీ వసతి గృహాల లో చదువుతున్న 209 మంది 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వల్లూరి క్రాంతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఉన్నతంగా ఎదగాలంటే చదువును నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ప్రతి విద్యార్థికి పదవ తరగతి చాలా ప్రధానమైనదని, విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. రానున్న 55 రోజుల్లో బాగా ప్రణాళికతో చదవాలని సూచించారు. పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఉద్భవించారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ తో తమ గోల్ ఐఏఎస్ కావాలని, ఏ విధంగా చదవాలి, ఇప్పటినుండి ఎలా ప్లాన్ చేసుకోవాలన్న దానిపై తమకు మార్గ నిర్దేశం చేయాలని కోరగా, ప్రణాళికతో ఉన్న సమయం, సబ్జెక్టు వారీగా ఎలా చదవాలన్నది వ్యక్తిగతంగా ప్లాన్ చేసుకోవాలని, చదివింది క్వాలిటీ గా ఉండాలని, రెగ్యులర్గా రివిజన్ చేసుకోవాలని, రాస్తూ చదవాలని, మానసికంగా స్థిర నిర్ణయం తీసుకొని కమిట్మెంట్ తో ఉండాలని, పట్టుదలతో చదివి అనుకున్నది సాధించాలని చెప్పారు. అనుకున్నది సాధించకపోతే నిరాశ పడవద్దని, చాలా అవకాశాలు ఉంటాయన్నారు. పట్టుదలతో చదివితే విజయం సొంతమవుతుందన్నారు. అనంతరం డోనర్ సత్యనారాయణ అందజేసిన ఆల్ ఇన్ వన్ బుక్, ఎగ్జామ్ ప్యాడ్ ,జామెట్రీ బాక్స్ లను విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్, మోటివేట్ స్పీకర్ మల్లికార్జున్ రావ్, కూన వేణుగోపాల్, ఆయా సబ్జెక్టుల ఎక్స్పర్ట్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అనీమియా నివారణే ప్రధాన ధ్యేయం

- అనీమియా ముక్త్ తెలంగాణగా రూపొందాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్):** ఏ ఒక్క విద్యార్థి రక్తహీనతతో బాధపడకూడదనీ, తెలంగాణను అనీమియా ముక్త్ తెలంగాణగా రూపొందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం పుల్కల్ మండలం, శివ్వంపేట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "అనీమియా ముక్త్ తెలంగాణ " కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లలకు రక్తహీనత ఉండకూడదన్న ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల వరకు ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆరోగ్యంగా ఉండడానికి రక్తహీనత నిర్మూలించాలని ఈ కార్యక్రమం పెట్టామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల రోజులు ప్రతిరోజు 100 నుంచి 300 మంది విద్యార్థులకు టెస్టులు చేయడం జరుగుతుందని, రక్తహీనతతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరగడానికి తీసుకునే ఆహారంలో ఐరన్ లోపం లేకుండా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని విద్యార్థులందరికీ టెస్టులు చేయడం జరుగుతుందన్నారు. రక్తహీనత లేని ఆరోగ్య సమాజం ఏర్పడాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పాఠశాలలోని పలువురు విద్యార్థులకు డాక్టర్లు పరీక్షించి హిమోగ్లోబిన్ శాతాన్ని చెక్ చేయడాన్ని మంత్రి స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. నిర్ణీత శాతం కన్న హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్స్ ఇచ్చారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ మాట్లాడుతూ అనీమియా విముక్త్ తెలంగాణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమమని, మనిషికి రక్తం ఎంత ముఖ్యమో, రక్తానికి హిమోగ్లో బిన్ అంతే ముఖ్యమని అన్నారు. రక్తహీనత నివారణపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత గల పిల్లలు మంచి ఐరన్ కలిగిన ఆహారం తీసుకోవాలని, మందులు కూడా వాడాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత సమస్య లేకుండా నివారిద్దామని అన్నారు. రక్తహీనతతో బాధపడే బాలికలకు పెద్దయ్యాక గర్భసమయంలోనూ ఇబ్బందులు ఏర్పడతాయని, ఎవరు కూడా రక్తహీనత తో బాధపడకుండా కావలసిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాయత్రీ దేవి, డాక్టర్లు, ఆందోల్ ఆర్డిఓ, పోలీస్ అధికారులు, ఎంపీడీవో, తహసిల్దార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షకుల సమస్యలను పరిష్కరించడంలో

# కేంద్ర ప్రభుత్వం విఫలం

- ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి
- సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు బంగారు నర్సింగరావు



**మల్కాజిగిరి, జనవరి 24(నినాదం న్యూస్ )**
కార్మిక, కర్షకుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయడం లేదని, పూర్తిగా విఫలం అయ్యిందని సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు బంగారు నర్సింగ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఓల్డ్ నేరేడ్ మెట్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనం లో బుధవారం సిఐటియు మల్కాజిగిరి మండల కమిటీ సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశానికి కే నాగరాజు అధ్యక్షత వాహిచారు. ఈ సందర్భంగా సిఐటియు మల్కాజిగిరి మండల కార్యదర్శి జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సి%శీ%గరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలు సక్రమంగా అమలు చేయాలని దేశవ్యాప్తంగా అన్ని జాతీయ కార్మిక సంఘాలు సమన్వయంతో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాల రాస్తుందని కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోర్డ్ లుగా తీసుకొచ్చిందన్నారు. ఇది కార్మికుల హక్కుల కాలరాయడమే అన్నారు. ప్రజల కోసం కాకుండా శ్రమజీవుల కోసం కాకుండా అన్ని వర్గాల జాతుల సమస్యల పరిష్కారం కోసం కాకుండా మోడీ ప్రభుత్వం మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్యన విభేదాలు సృష్టిస్తుందని, మతం వ్యక్తిగతమని మతం పేరుతో పరిపాలన సాగకూడదని భారత రాజ్యాంగ ప్రకారం పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం కలిగి ఉండాలని రాజ్యాంగం తెలియజేస్తుంది. కానీ మోడీ హిందుత్వ పేరుతో పాలన సాగిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, కార్మిక చట్టాలను మనువాద భావజాలాన్ని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలు, హక్కులను దూరం చేస్తున్నారు. ఇది దేశ ప్రజల అభివృద్ధికి ఆటంకదాయకమని, ఇలాంటి విధానాలను భారత ప్రజలు తిప్పి కొట్టాలని తెలిపారు. అనంతరం 26వ తేదీన బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని, పిబ్రవరి 16న జారిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక, కర్షక ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, రంగాల వారీగా ట్రేడ్ యూనియన్ నిర్మాణం చేయాలని, మండల కమిటీలో పలు తీర్మానలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మల్కాజిగిరి మండల నాయకులు ఎస్ ప్రభాకర్, సుమిత్ర, అనురాధ, ఎం కృష్ణమ్మ, అంజమ్మ , శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి అంజిరెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలుగా నియమింపబడిన గోదావరి అంజి రెడ్డి ని బిజెపి నాయకులు రామచంద్రపురం సాయి నగర్ కాలనీలోని తన నివాసంలో ఆమెకు శాలువ కప్పి బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక చేసిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లాస్థాయిలో పార్టీని బలోపేతానికి సాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశం అనుసారం నడుస్తానని పార్టీ విజయం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు దేవేంద్ర గౌడ్, బాల్ రెడ్డి, బాపిరాజు గౌడ్, మధుకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, వీరేశం, సురేష్, ధనరాజ్ గౌడ్, విష్ణువర్ధన్, బాలరాజు గౌడ్, సుధాకర్ రెడ్డి, నాగరాజు, సిహెచ్ మల్లేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన ఆటో యూనియన్ నాయకులు



**కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్):** ఏఐటీయూసీ అనుబంధ క్రాంతి ఆటో యూనియన్ ఐడీపీఎల్ నుండి గండిమైసమ్మ చౌరస్తా కు నడిపే ఆటో డ్రైవర్ల కొత్తగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శి రాజకుమార్,ఎల్లస్వామి ఆధ్వర్యంలో సిఐని కలసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శి హరినాథ్,శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ డ్రైవర్లు కచ్చితంగా లైసెన్స్ కలిగిఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో పైలటింగ్ ఉండకూడదని దాన్ని వల్ల అమాయకులు ఈ రెండు రోజుల్లో ఇద్దరు మరణించారని నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రయాణికులతో మంచిగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాము, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్ ,సీనియర్ నాయకులు కేశవులు,ఆటో యూనియన్ నాయకులు జహంగీర్, కుమార్,గోపి,శ్రీనివాస్,పూర్ణ చందర్,బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు





**కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవి వర్ధంతి వేడుకలకు హాజరైన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 24 నినాదం న్యూస్:** పరిటాల రవి గారి వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ లో ఏర్పటు చేసిన సంస్మరణ సభలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి హాజరై పరిటాల రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నిజాంపేట్ కాంగ్రెస్ నాయకుల కొలన్ శ్రీనివాస రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడత ఆదేశాలతో తెలంగాణ భవన్‌లో వేడుకలు




**ఇల్లందు,జనవరి24(నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ జాతీయ నాయకులు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను ఇల్లందు బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.బుధవారం పట్టణంలోని స్థానిక తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ నాయకులు,ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆదేశాలతో వద్దిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు,మేకల మల్లేష్,రమేష్,కోటగిరి రాజు,భరత్,మునాఫ్, యశ్వంత్,బాబా, చరణ్,గోపి,భాస్కర్, సురేందర్,అస్లం,తరుణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 253 మందిపై కేసులు

- ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 24(నినాదం న్యూస్):** మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేసి, శిక్షలు పడేలా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. ప్రతిరోజు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారితో పాటు లైసెన్సు, నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై కేసులు నమోదు చేస్తున్నట్లు, డ్రంకెన్ డ్రైవ్స్ తనిఖీలు చేపడుతునట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నెలలో చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలో 253 మంది మద్యం మత్తులో పట్టుబడ్డారని అన్నారు. డ్రంకెన్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడితే కౌన్సెలింగ్ ఇచ్చి, కోర్టుకు సబ్మిట్ చేస్తున్నామని, తరచూ పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టీఏ ఆఫీసర్లకు లేఖ పూర్వకంగా తెలిపినట్లు చెప్పారు. గత ఏడాది ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో 6309 మంది వాహనదారులపై కేసులను నమోదు చేశారని. వీరిపై అభియోగాలు మోపి చార్జ్‌షీటు దాఖలు చేయడంతో వాహనదారులకు రూ..33,51,890/- జరిమానా శిక్షను విధించినట్లు తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనం నడిపి ఏదైనా జరగరానిది జరిగితే ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఎలా బాధపడతారో తెలిపేలా సిద్ధం చేసిన వీడియోలను స్క్రీన్ పై చూపిస్తున్నామని, పిల్లలు అనాథలుగా మారడం, యాక్సిడెంట్స్ జరిగితే కుటుంబాలు వీధిపాలు కావడం వంటి వీడియోలు చూపడంతో పాటు బుధవారం, శనివారం కౌన్సెలింగ్ ఇస్తున్నామని తెలిపారు. చివరకు మళ్లీ డ్రంకెన్ డ్రైవ్ చేయబోమని వాళ్లతో ప్రమాణం చేయిస్తున్నామని, కౌన్సెలింగ్ తర్వాత వాళ్లను కోర్టులో ప్రొడ్యూస్ చేసామని అన్నారు. ఒకసారి తప్పు చేసిన వాళ్లు మళ్లీ పొరపాటు చేయకుండా మార్పు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని, అవి సత్ఫలితాలు వస్తున్నాయని అన్నారు. డ్రంకెన్ డ్రైవింగ్ కేసులలో పట్టుబడి శిక్ష ఖరారైన వాహనదారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, వీసాలు, పాసుపోర్టు అంశాల్లో ఇబ్బందులు తలెత్తుతాయని, యువత జాగ్రత్తగా ఉండాలని ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి సూచించారు. గత ఏడాదిలో 10 నుంచి 15 మంది మాత్రమే రెండోసారి తాగి వాహనాలను నడుపుతూ పట్టుబడ్డరని, ఈ పర్సెంటేజీని కూడా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## కురుమ సోదరులకు ఇచ్చిన మాట నిలుపుకున్న రజితా పరమేశ్వర్ రెడ్డి

- కురుమ భవనం అదనపు అంతస్తుకు రూ.30 లక్షల మంజూరు



**కాప్రా, జనవరి 24(నినాదం న్యూస్):** ఉప్పల్ లోని కురుమలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ లోని కాకుండా నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న కురుమ సోదరులు అన్ని రకాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతోనే ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉప్పల్ కురుమ సంఘం సోదరులకు కురుమ భవన నిర్మాణానికి మంజూరైన రూ 30 లక్షలకు సంబంధించిన అలాట్ మెంట్ కాపీలను రజిత పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థిని మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. మిగతా వారికి కూడా దశల వారీగా హామీలను నెరవేర్చనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కురుమసంఘం అధ్యక్షులు గొరిగ ఐలయ్య, జన్ని రఘు కురుమ, గొరిగ మల్లేష్, రేవు కృష్ణ, సోమ్ జంగయ్య, షాగా పెంటయ్య, బచ్చ రామ్ పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి, జనవరి 24(నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్‌కి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఇటీవల మేకల నవీన్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. నవీన్ యాదవ్ దశదినకర్మ కార్యక్రమంను అశ్రుత నివాళులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ పాల్గొని నవీన్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కౌన్సిలర్లకు విప్ జారీ

- కేసీఆర్ ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ విప్ జారీ..
- ఎన్నికల సమయంలో మారిన రాజకీయ సమీకరణలు..
- విప్‌ను ధిక్కరిస్తే పదవి గండం..
- సిపిఐ, స్వతంత్ర అభ్యర్థుల దారేటు..?





**ఇల్లందు,జనవరి24(నినాదం న్యూస్):** బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఆ పార్టీ బుధవారం విప్ జారీ చేసింది.ఫిబ్రవరి 5న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై అవిశ్వాస సమావేశం ఉన్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ విప్ జారీ చేశారు.ఈ మేరకు క్యాంపులో ఉన్న కౌన్సిలర్లకు విప్ పత్రాలను అందజేశారు.దీంతో దాదాపు మెజారిటీ కౌన్సిలర్లు సంతకాలు పెట్టారు.దీంతో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ రోజు ఏ జరుగనుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది.దీంతో అవిశ్వాస అంశం రాజకీయ వర్గాల్లో రసవత్తరంగా మారింది.

**ఎన్నికల సమయంలో మారిన రాజకీయ సమీకరణలు..**

ఇల్లందు మున్సిపాలిటీలో మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు.2020 జనవరిలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి 19,సిపిఐ నుంచి ఒకరు,ఎంల్ పార్టీ నుంచి 1,స్వతంత్ర అభ్యర్థులు 3 గెలుపొందారు.కాగా అసెంబ్లీ ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా గెలుపొంది మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,1వ వార్డ్ కౌన్సిలర్ వార రవి,22వ వార్డ్ కౌన్సిలర్ అంకెపాక నవీన్, 20వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ కాంగ్రెస్ పార్టీలో చేరారు.దీంతో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి 19 మంది,సిపిఐకు ఒక కౌన్సిలర్ ఉన్నారు.ఇదిలా ఉండగా మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానానికి బీఆర్ఎస్ పార్టీతో పాటు ఇతర పార్టీల కౌన్సిలర్లు కూడా వారికి మద్దతుగా ఉన్నట్లు సమాచారం.

**విప్‌ను ధిక్కరిస్తే పదవి గండం**

2019లో కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర సర్కారు కొత్తగా మున్సిపాలిటీల చట్టం రూపొందించింది.ఆ యాక్ట్‌లోని సెక్షన్ 37 ప్రకారం అవిశ్వాసం పెట్టడానికి సగం సభ్యుల కంటే ఒకరు ఎక్కువగా ఉండాలి.వారు జిల్లా కలెక్టర్‌కు నోటీసు ఇవ్వాలి.జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ అవిశ్వాసం సమావేశం నిర్వహించేందుకు ఆర్డీఓ స్థాయి అధికారిని నియమిస్తారు.ఆ అధికారి సమావేశం నిర్వహించేందుకు తేదీని నిర్ణయించి సభ్యులకు,అవిశ్వాసం మోపబడిన వ్యక్తికి రాతపూర్వక నోటీసులు ఇస్తారు.సమావేశానికి హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతులు అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తితే అవిశ్వాసం ఆమోదించినట్లు..లేదంటే వీగిపోయినట్లుగా ప్రకటిస్తారు.

**సిపిఐ,స్వతంత్ర అభ్యర్థుల దారేటు..?**

జాతీయ గుర్తింపు పార్టీగా ఉన్న సిపిఐ తరపున గెలిచిన వార్డ్ కౌన్సిలర్ సైతం ఇతర పార్టీల కౌన్సిలర్లతో క్యాంపు రాజకీయాలకు మద్దతు పలికారు.ప్రస్తుతం అసమ్మతి కౌన్సిలర్లతో పాటు సిపిఐ కౌన్సిలర్ సైతం క్యాంపుకు వెళ్ళడం గమనార్హం.కాగా పార్టీ తీసుకున్న నిర్ణయానికి ఆ కౌన్సిలర్ కట్టుబడి ఉంటారా లేదా ధిక్కరిస్తారా అని వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన కౌన్సిలర్లు క్యాంపుకు వెళ్లిన ఓటింగ్ సమయంలో స్వేచ్ఛగా తమ మద్దతును ఎవరికి ప్రకటిస్తారో చూడాలి.

# చట్టాలపై అవగాహన తప్పనిసరి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక..




**ఇల్లందు,జనవరి24(నినాదం న్యూస్):** బాలికలకు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని స్థానిక తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు.బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉచిత నిర్బంధ విద్య పెంపొందించుకోవాలని,చిన్న వయసులో బాల్య వివాహాలకు గురికాకుండా చూసుకోవాలని.అదేవిధంగా విద్యను అభ్యసించే చోట ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన,ప్రయాణం చేసేటప్పుడు అపరిచిత వ్యక్తుల వల్ల అప్రమత్తంగా ఉండాలని,రాజ్యాంగం కల్పించిన బాలిక హక్కులను సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాలని సూచించారు. ఇల్లందు బార్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్,జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్,ట్రెజరర్ కాంపల్లి ఉమామహేశ్వరరావు,కళాశాల ప్రిన్సిపల్,బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థినిలు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కోట్లల్లో అప్పులు మిగిల్చింది కేసీఆర్ ప్రభుత్వం...

- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్...




**కారేపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్):** గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి కెసిఆర్ కోట్లల్లో అప్పులు మిగిల్చారని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం అప్పాయి గూడెం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. కొద్ది రోజుల్లోనే ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసి మహిళల్లో సంతోషాలు రాష్ట్ర ప్రభుత్వం నిందిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ఐ నరసింహారావు, ఎంపీపీ మాలోతు శకుంతల కిశోర్, జెడ్పిటిసి వాంకుడోతు జగన్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సర్పంచి అజ్మీర అరుణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ), కోటి అప్పారావు, రామ్మూర్తి నాయక్, జామ్లా నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, నాగులు, సంత చైర్మన్ ఐలయ్య, కోఆప్షన్ సభ్యుడు అనీఫ్,లబ్ధిదారులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల రహదారులకు మోక్షమెప్పుడో.?

- రహదారులను పట్టించుకోరూ..
- రోడ్డు వంతెన లేక పాతురు వాసుల వేదన



**ఆళ్లపల్లి, జనవరి 24 నినాదం న్యూస్:** ఆళ్లపల్లి మండలంలోని రహదారుల రాతలు మారడం లేదు ఎన్నికల ముందు నేతలు చెబుతున్న మాటలు నీటి మూటలు గానే మిగిలిపోతున్నాయి మండలంలోని మర్కోడు పరిధిలో గల పాతూరు గ్రామస్తుల పరిస్థితి పాతూరు గ్రామస్తులు మేజర్ పంచాయతీ అయిన మర్కోడు వెళ్లాలంటే ఒకపక్క జల్లేరు వాగు మరోపక్క సేటు గారి చెరువు అలుగు వరద ఉధృతంగా ప్రవహించడంతో వర్షాకాలం వస్తే గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంటుంది వ్యవసాయ పనులకు వెళ్లాలన్న గ్రామస్తులకు దారులు లేక అత్యవసర పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారు పాతూరు గ్రామాలకు వాగులతో పాటు రోడ్డు సౌకర్యం కూడా లేకపోవడంతో వారి ఇబ్బందులు వర్ణాతీతంగా మారాయి గతంలో ఆళ్లపల్లి పోలీసులు పాతూరు రోడ్డుకు తూములు వేసి గ్రావెల్ పోసినప్పటికీ వరదకు కొట్టుకుపోయింది. వరదకు రహదారి కొట్టుకపోయి నాలుగు నెలలు గడుస్తున్న రహదారికి తాత్కాలికి మరమ్మత్తులు చేసేవారే కరువయ్యారు రోడ్డు వంతెన సమస్యను ప్రజాప్రతినిధుల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చేయూత అధ్వర్యంలో పెన్నులు, బుక్స్ పంపిణీ




**పాలేరు, జనవరి 24(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజు చేయూత పంపిణీ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం వారు అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. సర్పంచ్ వార్డ్ మెంబర్ చేతుల గుగ్గిళ్ళ దివ్యమూర్తి చేతుల మీదగా ఈ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ, తాను ఎంతో కష్టపడి చదివి అపరమేధావి స్థాయికి ఎదిగానని విద్యార్థులకు తెలియజేసినారు. జాతీయ కమిటీ అధ్యక్షులు, ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ, విద్య వలన ఎంతో ఎత్తుకు ఎదగవచ్చుని చదువు యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు తన్నీరు లక్ష్మి కమిటీ సభ్యులు పాఠశాల విద్యా ర్థులు గుగ్గిళ్ళ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు సిద్దెల గురునాథం, ఉపాధ్యక్షులు పంబ సూర్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞాన రత్నం, కోశాధికారి బొడ్డు బాబురావు సంయుక్త కార్యదర్శి బొమ్మ సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి సిద్దెల అజిత్, గౌరవ సలహాదారులు దుడ్డెల సంజయ్, పసుమర్తి గురునాథం, కొమ్ము సద్గున్, కొత్తకొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డుమెంబర్ బొల్లగాని రామారావు అంతర్జాతీయ నంది అవార్డు గ్రహీత అనాసా గరం మాజీ సర్పంచ్ చిలక బత్తిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో ప్రత్యేక వైద్య శిబిరం...

- కేంద్ర పథకాలపై ప్రచారం చేస్తున్న అధికారులు...



**కారేపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని పాత కమలాపురంలో బుధవారం ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పంచాయతీలోని వివిధ గ్రామాలకు చెందిన రోగులు ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. వారికి మందులను అందజేశారు. దీర్ఘకాలిక రుగ్మతలు ఉన్న వారిని గుర్తించి వారి పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ పద్మమంగ్యా, వీఏవో అధ్యక్షురాలు కొత్త మంగతాయి, కార్యదర్శి అజ్మీర రోజా, ఏఎన్ఎం ధారావత్ కళావతి, విజయ, అంగన్‌వాడీ టీచర్ అనసూయ, వైరా ఎమ్మెల్యే అనుచరుడు కొత్త వెంకటేశ్వర్లు, కొడిమళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కేంద్ర పథకాలపై ప్రచారం..**

కేంద్రప్రథకాలపై పాతకమలాపురంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ప్రత్యేక ప్రచార రథంలో ప్రభుత్వ పథకాలపై వికాసిత భారత్ పేరుతో రూపొందించిన వీజువల్స్ రూపంలో ప్రజలకు వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## అయోధ్య రామ మందిరంలో ఎంపీటీసీ దంపతులు...



**కారేపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్):** అయోధ్య లోని రామ మందిరానికి బుధవారం ఉసిరికాయలపల్లి ఎంపీటీసీ మూడ్ జ్యోతి, మోహన్ దంపతులు వెళ్లారు. ఆలయంలో కొలువుతీరిన బాలరాముడు విగ్రహాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మండల ప్రజలతో పాటు యావత్ దేశం సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ప్రపంచం గర్వించదగ్గ సుందరంగా రామమందిరం తీర్చి తీర్చిదిద్దబడిందని కొనియాడారు.

## ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలకు స్మార్ట్ టీవీ బహుకరణ




**ఆళ్లపల్లి, జనవరి 24 నినాదం న్యూస్:** కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జనరల్ మేనేజర్ కుమారస్వామి అంజలి గార్ల కుమార్తె ఉషా రామ్ వీరు ఆస్ట్రేలియా లో స్థిరపడ్డారు.ఉషా రామ్ దంపతులకు ఒక కుమారుడు విశ్వమహాదేవ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా అరుణ హీర్యా గారి సహకారంతో మండల పరిధిలోని తునిబండల పాఠశాలకు 50000 విలువ గల స్మార్ట్ టీవీని బహుకరించారు. ఇలా గిరిజన పిల్లలకు ఈ విధంగా సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కుమారస్వామి గారు మాట్లాడుతూ మీరు చదువులో మంచి శ్రద్ధ కనబరిస్తే మీకు త్వరలో ఇంకో బహుమానం ఇస్తా అని పిల్లలను ప్రోత్సాహం ఇచ్చారు. హీర్యా అరుణలు కూడా పిల్లలకు వారి ఆశీస్సులు అందజేశారు. పాఠశాల హెడ్ మాస్టర్ ఇస్లావత్ నరేష్ హర్షం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హాతీరాం, సిఆర్పి రామయ్య, ఎస్ఎంసి చైర్మన్ సమ్మయ్య, నాగమణిలు పాల్గొన్నారు.

# వంద రోజులు అభయ హస్తం గ్యారంటీ పథకాల అమలు

- పల్లె దావఖానా ప్రారంభించిన మంత్రి
- ఆసుపత్రి లో బెడ్ ల కోసం రూ 50 వేలు అందజేత
- రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి



**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 24 (నినాదం న్యూస్)**
వందరోజులలో అభయ హస్తం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం నాడు ఆయన బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామంలో 6 కోట్ల 31 లక్షలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మైలారం గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దావఖానా నూతన భవనాన్ని ప్రారంభించి బెడ్ల ఏర్పాటు కోసం మంత్రి స్వంత డబ్బులు 50 వేల రూపాయలు స్వయంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ వందరోజులలో అభయ హస్తం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. హాజీపూర్ బ్రిడ్జిని ఆరు నెలల లోపు పూర్తి చేస్తామని, అలాగే హాజీపూర్ గ్రామంలో 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అఘాత్యాలకు బలైపోయిన బాలికల కుటుంబాలకు అండగా ఉంటామని, వారి కుటుంబాలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అలాగే వారి కుటుంబంలో అర్హులైన వారికి ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. 17 కోట్లతో కొలనుపాక బ్రిడ్జి పనులకు ఈరోజు శంకుస్థాపన చేసుకుంటున్నామని, జైన దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి రోజు రాష్ట్రంలో 40 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్య సహాయం కింద ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచి అండగా ఉన్నామని తెలిపారు. చెప్పిన పనులే కాకుండా, చెప్పని పనులు కూడా చేస్తున్నామని అన్నారు. చీకటిమామిడి - వడపర్తి, నాగినేనిపల్లి - అనంతారం, మర్యాల- చీకటిమామిడి రోడ్ల పనులు వారం రోజుల్లో టెండర్ పిలిచి పనులు చేపడతామని అన్నారు. ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ, మార్చిలో గ్రూప్ -2 నిర్వహిస్తామని, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ హాజీపూర్ లో బ్రిడ్జి నిర్మాణంతో దూరాభారం తగ్గుతుందని, బ్రిడ్జి శాంక్షన్ చేసిన మంత్రి గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన కెట్రా కారు ప్రారంభం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాయని గూడెం సన్ సాయి హుందాయి షోరూం లో నూతన కేట్ర కారును బుధవారం ఆర్టీవో అధికారి ఎం. వెంకటయ్య షోరూం ఎండి మద్ది వినిలా రెడ్డి తో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భారత్ మార్కెట్లో అత్యుత్తమ వాహనంగా కెట్ర అన్ని రకాల ఫ్యూచర్స్ ను కలిగి ఉందని తెలిపారు. కారు ప్రారంభ ధరను 11 లక్షల నుండి 24 లక్షలుగా సంస్థ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ క్రాంతి కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి



**పరకాల, జనవరి 24 (నినాదం న్యూస్)**
పరకాల మున్సిపల్ పరిధిలోని 56వ బూత్ లో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఎమ్మెల్సీ పట్టభద్రులుగా కలిగి ఉన్న గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు చేసుకోవాలని, పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బూత్ కన్వీనర్ బొమ్మ కంటి చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం పట్టణ కేంద్రంలోని కాలనీలలో తిరుగుతూ డిగ్రీ ఉత్తీర్ణులైన మరియు డిప్లమా పట్టాగలిగినటువంటి ప్రొవిజినల్ మరియు ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డు కలిగియుండి అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క సర్టిఫికెట్ ద్వారా ఆన్లైన్ చేయించి ఓటు హక్కును పొంది ఓటు వినియోగించుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్ బొమ్మకంటి చంద్రమౌళి, బూత్ సభ్యులు బొచ్చు కట్టయ్య, బొచ్చు అనంత్, బోచ్చు రాజు, బొచ్చు కవిత, బొచ్చు అనిల్, మడికొండ లలిత పాల్గొన్నారు.

## చర్లపల్లిలో జాతీయ బాలికల దినోత్సవ ర్యాలీ..

**పరకాల, జనవరి 24 (నినాదం న్యూస్)**
నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ఒకటి, రెండు భీముడు లక్ష్మి నందిపాటి సంధ్య టీచర్ల ఆధ్వర్యంలో బాలికా దినోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు మహిళ ఉపాధ్యాయులు బేటి బచావో బేటి పడావో, బాలికల చదువు భవితకు వెలుగు, నేటి బాలిక రేపటి అమ్మ, ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లని ఎదగనిద్దాం అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్ల లేని ఇల్లు చందమామ లేని ఆకాశం ఒకటే అని అందుకే ప్రతి ఇంటిలో వెన్నెల లాగా ఒక కూతురు ఉండాలని, ఆడపిల్ల దేశానికే గర్వకారణమని అన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నిగ్గుల శ్రీదేవి మాట్లాడుతూ నేటి బాలిక రేపటి అమ్మని, ప్రతి ఇంటికి మణిదీపం బాలిక అని, భరతమాతకు మరో రూపమే బాలికా అని, బాలికలు లేకుంటే భవిష్యత్తే అందకారమని, బాలికల సంరక్షణలో భారతదేశం వెలగొందాలని



ఆశిద్దాం అని అన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్ నందిపాటి సంధ్య బాలికలతో మహిళా ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడి టీచర్స్ బీముడు లక్ష్మీ,నందిపాటి సంధ్య ,విద్యా వాలంటీర్ పర్షవేని జ్యోతి, ఆయాలు అరుణ, సుశీల, సరోజన విద్యా వాలంటీర్ బాబురావు, ఐఆర్పి రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ జిల్లా సమావేశం జయప్రదం చేయాలి



**మిర్యాలగూడ, జనవరి 24 (నినాదం న్యూస్)**
శాలిగౌరారంలో టీఎస్ యుటిఎఫ్ జరగనున్న నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశం విజయవంతం చేసేందుకు గాను బుధవారం మిర్యాలగూడ పట్టణ టీఎస్ యుటిఎఫ్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు వేదశ్రీ అధ్యక్షతన మండల ప్రాథమిక పాఠశాల షాబునగర్లో లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ రద్దు చేయాలని, పిఈటి, పండిట్ పోస్టుల అప్రిడేషన్ పెండింగ్ బిల్లులు, తదితర సమస్యలు పరిష్కరించాలని సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ల మధుసూదన్ ఉపాధ్యక్షులు సాజిద్ అలీ, ఉమా శంకర్ సారయ్య , జానకమ్మ, హరి,మొదలైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాగునీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలి

- రైతు సంఘం ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కు వినతి

**మిర్యాలగూడ, జనవరి 24 (నినాదం న్యూస్)**
నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ కార్యదర్శి టి సాగర్ నాగార్జునసాగర్ ఎడమకాల ఆయకట్టు పరిధిలో నల్గొండ సూర్యాపేట ఖమ్మం జిల్లాలలో వరి పంటలు సాగు చేశారని సాగునీటి విడుదల అవుతుందని ఆశతో కొందరు బోర్లు బావుల కింద మరికొందరు పంటలు సాగు చేశారని మంత్రికి వివరించారు. మొత్తంగా 30% మేరకు పంటలు సాగు అయ్యాయని ఇప్పుడు చేతికి వచ్చే సమయంలో సాగునీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు బావులు ఎండిపోయాయని తెలిపారు. సాగర్ ప్రాజెక్టు నుండి 15 టీఎంసీలు నీటిని వాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు 10 రోజులపాటు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని అవసరమైతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి ద్వారా నీటిని తెప్పించుకొని పంట పొలాలకు సాగునీటిని విడుదల చేయాలని కోరారు. స్పందించిన మంత్రి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. వారి వెంట ఆ సంఘం సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



## రవిచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు నాయకులు



**కేసముద్రం, జనవరి 24 (నినాదం న్యూస్)**
రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేసముద్రం మండల కాపు నాయకులు ఖమ్మంలోని ఆయన స్వగృహానికి వెళ్లి బొకే మరియు శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి, కేసముద్రం మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి, ప్రధాన కార్యదర్శి కముటం స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల సుధాకర్, ఉపాధ్యక్షులు పాల శ్రీనివాస్, నూకల వెంకటేశ్వర్లు, సాంకేతిక విభాగం అధ్యక్షులు పిన్ని రాము, కార్యవర్గ సభ్యులు గుండు దామోదర్, ఆరుద్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలి

- ఎంవిఐ శీలం ప్రవీణ్ కుమార్ రెడ్డి



**మిర్యాలగూడ, జనవరి 24 (నినాదం న్యూస్)**
18 సంవత్సరాల లోపు వారికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు శిక్షార్హులవుతారని మిర్యాలగూడ ఎం వి ఐ శీలం ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు 18 సంవత్సరాలకు పైబడిన వారు డ్రైవింగ్ లైసెన్స్ లు తీసుకొని వాహనాలు నడపాలని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగి అమాయకులు బలవుతున్నారన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్లను అనుమతించవద్దని తెలిపారు బస్సు డ్రైవర్లు ప్రయాణికులను గమ్యస్థానం చేర్చే వరకు జాగ్రత్త వహించాలన్నారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించని షాపును సీజ్ చేసిన బల్దియా అధికారులు

- రెడ్ నోటీసు అందజేసిన స్పందించని యాజమాన్యం
- దుకాణాన్ని సీజ్ చేసి పెనాల్టీ విధించిన రెవిన్యూ అధికారులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
గత రెండు సంవత్సరాలుగా పన్ను చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న షాప్ కు రూ 80,448 పెనాల్టీ విధించి అట్టి దుకాణాన్ని సీజ్ చేసినట్లు బల్దియా రెవిన్యూ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి యూసుఫోద్దిన్ మాట్లాడుతూ నగరవాసులు పన్నులు నకాలంలో చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న పన్నులను వెంటనే చెల్లించాలని, లేనిచో మునుసిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకొని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. లష్కర్ బజార్‌కు చెందిన ఇండియన్ టేర్రైయిన్ నిర్వాహకులు గత 2 సం నుండి బల్దియా కు పన్ను చెల్లించడం లేదని, పలుమార్లు పన్ను చెల్లించాలని కోరడం జరిగిందని, అయినను స్పందన లేకపోవడం వల్ల రెడ్ నోటీసు జారీ చేశామని, అయినను ఫలితం లేకపోగా కమీషనర్ ఆదేశం మేరకు అట్టి షాప్‌ను సీజ్ చేయడం జరిగిందని ఆర్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ భరత్ చంద్ర, బిల్ కలెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.



## కుర్మేటి పెద్దరాములు మృతి పార్టీకి తీరని లోటు

**చింతపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ సభ్యులు కురుమేడు గ్రామ నివాసి కురుమేటి పెద్ద రాములు మృతి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు అన్నారు. బుధవారం కురుమేడు గ్రామంలో పెద్ద రాములు మృత దేహానికి
పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కురుమేటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కోశాధికారి సంభారి శంకర్, కురుమేటి కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలి



**చింతపల్లి, జనవరి 24 (నినాదం న్యూస్)**
దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కోరారు. రానున్న ఎంఎల్ సి ఎన్నికల కోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీపీ జానీ యాదవ్ , మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్యా ,వజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ , ఎన్ ఎస్ యు ఐ. నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్ నాయక్ తదితరులు ఉన్నారు.

# అగ్రంపాడ్ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్ పోలీస్ కమిషనర్

పరకాల, జనవరి 24 (నినాదం న్యూస్)
ఫిబ్రవరి నెలలో జరగబోయే ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ సమ్మక్క -. సారలమ్మ జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పరిశీలించారు. అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆలయ అధికారులు, పూజలు ఘన స్వాగతం పలికాగా ఇరువురు అమ్మవార్ల గద్దెల వద్ద పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం జాతర సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు వాహన పార్కింగ్, క్యూ లైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గుడెప్పాడు క్రాస్ రోడ్డు పరిశీలించిన సిపి**

త్వరలో జరగబోయే మేడారం జాతర పురస్కరించుకొని గుడెప్పాడు మీదుగా కొనసాగే వాహనాలు రాకపోకలను ఎలాంటి అంతరాయము కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో పాటు ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్ కు సూచనలు, సలహాలను అందజేశారు.
బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదులు అందజేసే పిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రీసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం తో స్టేషన్ లోని వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్, యం. ఆర్. ఓ జగన్ మోహన్, ఇ. ఓ శేషగిరి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## నెగ్గిన అవిశ్వాసం నూతన అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవం

- నూతన అధ్యక్షుడిగా కొత్త రఘుపతి..



**కోదాడ, జనవరి 24 (నినాదం న్యూస్)**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిమ్మిరియాల నూతన అధ్యక్షునిగా కొత్త రఘుపతి ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక చిమిరియాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు పాలకవర్గ సభ్యులు అవిశ్వాసం కోరగా, ఈరోజు నిర్వహించిన ఎన్నిక కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యుడు కొత్త రఘుపతిని నూతన అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా పత్తిపాక రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొత్త రఘుపతి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి , వంగవీటి రామారావు కు మా పాలకవర్గం తరపున, నా తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

## విద్యార్థికి ప్రశంసాపత్రాన్ని అందజేసిన అడిషనల్ కలెక్టర్




**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
51వ రాజ్య స్తార్య బాల్ వైజ్ఞానిక ప్రదర్శనకి రాష్ట్రస్థాయిలో ఎంపిక అయిన మదర్స్ లావ్ హై స్కూల్ కు చెందిన విద్యార్థి మహమ్మద్ ఇమదుద్దీన్ కు వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్స్ లావ్ హై స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముభీన్. గైడ్ టీచర్ ఫిర్దౌస్ హుస్సేన్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్స్ లావ్ హై స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముభీన్ మాట్లాడుతూ "సైన్స్ ఫెయిర్" లలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ద్వారా వారికి భవిష్యత్తు సైంటిస్టులు కావాలనే ఆలోచన ధోరణి వారిలో కలుగుతుంది అని విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలతో కూడిన అత్యుత్తమ విద్యను అందించడమే తమ ధ్యేయం అని అన్నారు.

## టిపియుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కేసముద్రం, జనవరి 24 (నినాదం న్యూస్)**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, కేసముద్రం మండలం శాఖ ఆధ్వర్యంలో తపస్ (టిపియుఎస్ ) క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ జిల్లా బాధ్యులు శ్రీ రాగి సోమనర్సయాచారి , మండల శాఖ బా ధ్యులు వోమ సంతోష్ , రాజు మరియు మండల ఉపాధ్యాయులు , హనుమాన్ టెంపుల్ అయ్యగారు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఎమ్మెల్యేకు తల్లితండ్రుల పిర్యాదు



**కేసముద్రం, జనవరి 24 (నినాదం న్యూస్)**
కల్వల మోడల్ స్కూల్ ను ప్రభుత్వం అత్యాధునిక సదుపాయాలతో ఉన్నత విద్యా ప్రమాణాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడితే, అందుకు భిన్నంగా కలవల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరుస సెలవుల పేరుతో, మీటింగ్ ల పేర్లతో స్కూలుకు రాకుండా స్కూల్లో విద్యార్థులకు కనీసం వాటర్ సౌకర్యం లేకుండా, అమ్మాయిలకు టాయిలెట్ సౌకర్యం కల్పించకుండా ,విద్యార్థులలో క్రమశిక్షణ చర్యలు చేపట్టకుండా, మరియు ఇటీవల ఎస్ఎంసి ఎన్నికల నోటిఫికేషన్ కొరకు చేపట్టిన పేరెంట్స్ మీటింగ్ కు హాజరుకాకుండా స్కూల్ వ్యవస్థను భ్రష్టు పట్టే విధంగా ప్రిన్సిపాల్ ప్రవర్తన వున్నదని అతడి మీద గతంలో డి.ఇ.వో స్థాయిలో మరియు ఎంఈ ఓ, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీపీ ,జడ్పిటిసి, స్థానిక సర్పంచులు మందలించినా కూడా ప్రిన్సిపాల్ ప్రవర్తనలో మార్పు రాకుండా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ తొలగించి కొత్త ప్రిన్సిపాల్ ను అపాయింట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తల్లి తండ్రులు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు

# బిజెపి పార్టీ నిజామాబాద్ ఎంపీగా పోటీ చేస్తా..!

- బిజెపి ఐకమాండ్‌ను టికెట్ అడుగుతా
- ఇస్తే మాత్రం ఎంపీగా గెలుస్తా..
- అల్జాపూర్ శ్రీనివాస్

**ఆర్మూర్, జనవరి 24 (నినాదం న్యూస్)**
ఆర్మూర్ భారతీయ జనతా పార్టీ అదిలాబాద్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ అల్జాపూర్ శ్రీనివాస్, పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి ఈ విధంగా మాట్లాడారు.10 సంవత్సరాలలో భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ ,దేశ ప్రధానిగా పదవిలో ఉండి దేశాన్ని అగ్రదేశాలతో పోటీ పడుతుందని అన్నారు. రైతులకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి,పసుపు బోర్డు ఏర్పాటు విషయమై ప్రధానితో చర్చిస్తున్నారని అన్నారు, 42 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి ఒక సైనికుడు లాగా పని చేస్తున్నానని అల్జాపూర్ శ్రీనివాస్, అన్నారు.ఈసారి నిజామాబాద్ ఎంపీగా పోటీ చేయడానికి టికెట్ ఆశిస్తున్నానని విషయం ఐ కమాండ్ దృష్టికి తీసుకెళ్లానని టికెట్ వస్తే నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసి గెలుస్తానని ధీమా వ్యక్తపరిచారు.ఆర్లెడీ సెంట్రల్ టీం సర్వే ప్రారంభించిందని ఆ సర్వేలో నాకు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని పాత్రికేయ సమావేశంలో తెలిపారు. కన్యూమర్ మీద గత ప్రభుత్వం వేసింది దుబారా ఖర్చుల కోసం కోట్ల డబ్బును వృధా చేసింది కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కోట్ల రూపాయల అవినీతి జరిగినది తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వెనక ఆలోచించదగిన విషయం బిజెపి పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ, భారతదేశ ప్రధానిగా పది సంవత్సరాలు పాలిస్తూ ఉత్తరప్రదేశ్లో ఒక గొప్ప కార్యం చేశారు.అయోధ్యలో రాముని మందిరాన్ని నిర్మింపజేసి రామ జన్మభూమి అని భారతదేశ ప్రజలకు రామ మందిరం నిర్మాణ త్యాగశీరులకు ఎంతో గౌరవాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చలేని హామీలను ఇచ్చి గద్దెనెక్కిందని ఆ పథకాలు అడిగేసరికి గత ప్రభుత్వం చేసిన అప్పులను మంత్రులు చూపిస్తున్నారని ఈ పథకాలు తెలంగాణ ప్రజలకు ఇవ్వడంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారో ప్రజలకు తెలపాలని ఎప్పుడు ఇస్తారో ప్రజలకు తెలుపవలసిన అవసరం కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు.భారతీయ జనతా పార్టీ పాలిస్తున్నా రాష్ట్రాలలో పీఎం ఆవాస్ యోజన కింద మూడు కోట్ల ఇండ్లను కట్టించి పేదవారికి తాళం చెవి ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ అని పొగిడారు.మన ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంతో



ఆలోచన చేసి ఇళ్లను నిర్మించుకోవాలని అవి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో బిజెపి. రైతు మోర్చా నాయకులు. నూతల శ్రీనివాస్, జిల్లా యువజన మోర్చా నాయకులు జెస్సు అనిల్, దళిత మోర్చా నాయకులు రాజారాం, వెల్కమ్ వేణు. బిజెపి మండల కన్వీనర్ బ్యాగ ఉదయ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణ కూల్చివేత

- ఏనుమాముల 100 ఫీట్ల రోడ్ లో తొలగింపు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
బల్దియా పరిధి ఎనుమానుల 100 ఫీట్ రోడ్ ప్రాంతంలోలో అక్రమం గా కబ్జా చేసి నిర్మించిన కట్టడాన్ని బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్, డిఆర్ఎఫ్ విభాగాలు పోలీస్ వారి సహాకారం తో కూల్చివేసినట్లు సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా సి పి మాట్లాడుతూ కమీషనర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుందని, ఏనుమాముల వంద ఫీట్ ల రోడ్డు ప్రాంతం లో రోడ్డు ను ఆక్రమించుకొని అక్రమం గా ఇంటి నిర్మాణం చేసిన యజమానికి నోటీసులు జారీ చేయడం జరిగిందని, వారి నుండి ఎలాంటి వివరణ రాలేదని,అట్టి ఇంటి కి తాళం వేసి ఉండడం తో బుధవారం పోలీసు వారి సమక్షం లో వీడియో రికార్డింగ్ ద్వారా



పంచనామా నిర్వహించి కూల్చివేయడం జరిగిందని,అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని, నిబంధనలకు లోబడి అనుమతులు పొంది నిర్మాణాలు చేయాలని ఈ సందర్భం గా ఏ సి పి తెలిపారు. ఈ కార్యక్రమం లో టి పి బి ఓ లు శ్రీకాంత్, నరేందర్, రాజు నాయక్, సంధ్య రాణి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యా విధానం 2020 ఉపసంహరించుకోవాలని కోరుతూ పిడి ఎస్ యు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిడిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలే బోయిన కిరణ్ కోరారు. అడ్డు అదుపు లేకుండా విద్యను వ్యాపారి కరణ చేయడం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సింహాద్రి, భరత్,రహీం,సంపత్, శివ, బాను,ఇతరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 55ను రద్దు చేయాలి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
జీవో నెంబర్ జీవో నెంబర్ 55ను తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ హార్టికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమిని నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం సరికాదని అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్నాయని ఆ భూములలో హైకోర్టు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అనంతరం నిరసన తెలుపుతున్న నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## చిన్నారులకు ఉత్తమమైన విద్యను అందించాలి

- అంగన్వాడీలకు ఆర్డర్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
వనపర్తి నియోజకవర్గ ప్రాజెక్ట్ పరిధిలోని మినీ అంగన్వాడీలలో విధులు నిర్వహించే టీచర్లను అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం పదోన్నతిని కల్పించింది. ఈ సందర్భంగా వనపర్తి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 27 మంది టీచర్లు విధులు నిర్వర్తిస్తుండగా మొదటి విడతగా 19 మంది టీచర్లకు పదోన్నతి కల్పిస్తూ జారీచేసిన ఆర్డర్ కాపీలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయా అంగన్వాడి కేంద్రాల టీచర్లకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతులు పొందిన టీచర్లు విద్యార్థుల కు ఉత్తమమైన విద్యాబోధన అందించాలని విద్యార్థులకు పూర్వపు విద్యనే



భవిష్యత్తు మార్గాలను నిర్దేశిస్తుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణ చైతన్య సూపర్వైజర్లు హాజీరా, జ్యోతి, సుధా, ఈదమ్మలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు,

## అధికారిక లోపం ఆర్టీసీ ఆదాయానికి శాపం కథనానికి స్పందన



అధికారికలోపం...
ఆర్టీసి
ఆదాయానికి శాపం





**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
రెండు రోజుల క్రితం నినాదం దినపత్రిక ప్రధాన సంచికలో అధికారిక లోపం ఆర్టీసీ ఆదాయానికి శాపం అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది బుధవారం రోజు తీసి అధికారులు కొత్త బస్టాండ్ ఆవరణలో కొందరు అక్రమంగా ఆక్రమించి ఎలాంటి టెండర్లు లేకుండా పలు రకాల దుకాణాలు టీ స్టాల్ ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు సాగిస్తుండడంతో నినాదం దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందిస్తూ ఆర్టీసీ అధికారులు స్పందించారు అలాగే బస్టాండ్ ఆవరణలో వివిధ షాపుల యాజమాన్యులు ఇష్టానుసారంగా అందరూ ఇష్టమొచ్చిన వస్తువులు అమ్ముకుంటున్నారని ప్రజాపాలనలో కలెక్టర్కు విన్నవించారు నినాదం పత్రికలో వచ్చిన వార్త స్పందిస్తూ అధికారులు బస్టాండ్ ఆవరణలో చర్యలు చేపట్టారు ఇప్పటికైనా ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు బుధవారం రోజు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో టెండర్ లేకుండా నిర్వహిస్తున్న టీ స్టాల్ ను మూత వేశారు.

## పరిటాల రవి సేవలు మరువలేనివి



**కోదాడ, జనవరి 24 (నినాదం న్యూస్)**
పరిటాల రవి జిల్లా అభివృద్ధికి, పార్టీ కోసం చేసిన సేవలు మరువలేనివి అని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన 19వ వర్ధంతిని పురస్కరించుకొని వారి స్వగ్రామం అయిన అనంతపురం జిల్లా రామగిరి మండలం వెంకట్రాపురంలో వర్ధంతి వేడుకలకు కోదాడ పట్టణ నాయకులు ఉన్న హనుమంతరావు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు. పిట్టల శోభన్ బాబు .షేక్ హబీబ్ .ఏటుకూరిసురేష్. గుంటుపల్లి శ్రీనివాసరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయన వర్ధంతికి వేలసంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అభిమానులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.

## పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి

- కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్

**కోదాడ, జనవరి 24 (నినాదం న్యూస్)**
రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని కోదాడ డివిజన్ విద్యాధికారి. సలీం షరీఫ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ప్రత్యేక అధికారిగా విద్యార్థులకు అందిస్తున్న విద్యా,వసతి, సౌకర్యాలను వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి. పద్మ తో కలిసి పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులను ఏ,బీ,సీ



గ్రూపులుగా విభజించి వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ప్రభుత్వం వసతిగృహాల్లో నాణ్యమైన భోజనం, విద్య, వసతి సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, స్వరూప, రేణుక, పద్మ,స్వాతి,ఉషా తదితరులు పాల్గొన్నారు.

# రామానుజం గణిత పరీక్షలో తేజ విద్యార్థుల ప్రతిభ

**కోదాడ, జనవరి 24 (నినాదం న్యూస్)**
తెలుగు రాష్ట్రలలో గణిత పరిశోధనకు పేరుగాంచిన సంస్థ రామచంద్రపురం కు చెందిన రామానుజం ఎడ్యుకేషన్ సోసైటి గణితంలో చురుకైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం వీరు 6నుంచి 10వ తరగతి వరకు పాఠశాల విద్యార్థుల కోసం రామానుజం మాథ్స్ టాలెంట్ టెస్టు ను నిర్వహిస్తారు. ఈ విద్యా సంవత్సరానికి నవంబర్ 7, డిశంబర్ 22 న రెండు విడతలుగా ఈ పరీక్షనిర్వహించారు. తేజ విద్యాలయ కోదాడ విద్యార్థులు (10) మంది గణిత ప్రతిభా పరీక్షలో ప్రతిభ సాధించి సర్టిఫికెట్ , పతకం మరియు ట్రోఫీ లను గెలవడం జరిగింది. 10 వ తరగతిలో పంతంగి మనస్విని , 9 వ తరగతిలో రమ్యశ్రీ, రక్షిత 8 వ తరగతి నుంచి సునందు వర్ధన్ రెడ్డి , 7వ తరగతి నుంచి షేక్ రియా, ఆశ్రిత , దేవేశ్వర ప్రసాదు మరియు 6వ తరగతి నుంచి మోక్షిత్, భువన్ తేజ , విష్ణువర్ధన్ , భాగ్య శ్రీ లు చక్కగా రాణించి సర్టిఫికెట్ మరియు పతకాలు సాధించారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ మంత్రిప్రగడ వేణుగోపాలరావు మరియు ఇతర గణిత ఉపాధ్యాయులు బద్రినాథ్ , బ్రహ్మ రెడ్డి, రేణుకలు అభినందించారు.



# ప్రజా ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరి తరం కాదు

- ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**కరీంనగర్, జనవరి 24 (నినాదం న్యూస్)**
జిల్లా కేంద్రాల్లో ఐటీ టవర్ నిర్మించినా అనుకున్న మేరకు సాఫ్ట్వేర్ కంపెనీలు ఎందుకు రావడంలో అధ్యయనం చేసి ప్రోత్సహించేందుకు తగుచర్యలు తీసుకుంటామని, ఐటీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఐటీ టవర్లు నిర్మించినంత మాత్రాన ఐటీ వృద్ధి జరగదని వాటిని బలోపేతం చేసేందుకు యత్నిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐటీ రంగం హైదరాబాద్,తో పాటు జిల్లా కేంద్రాలకు మాత్రమే పరిమితం కాకూడదని త్రీటయర్ పట్టణాలకు కూడా విస్తరించి అక్కడ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భాజపా భారాసలు తమ ఉనికి కాపాడుకోవడానికే ఆరాటపడుతున్నాయని.. పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ధర్మపురి వెళ్తున్నక్రమంలో కరీంనగర్లో



కొంతసేపు ఆగి మీడియాతో మాట్లాడారు. నిన్న కేవలం మేనిఫెస్టో ఇచ్చిన హామీలు ఏమేరకు అమలు అవుతున్నాయి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మాత్రమే సమీక్ష జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల్లో మంచి విషయాలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామ న్నారు. మేడిగడ్డ నాణ్యత ప్రమాణాల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియడమే కాకుండా దానికి సంబంధించిన నివేదికను కూడా ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. కరీంనగర్లో ఐటీ కరీంనగర్ ను బలోపేతం చేసేందుకు హెచ్ సి ఎల్ లాంటి పెద్ద సంస్థలను ఆహ్వానిస్తున్నామని అన్నారు. రాష్ట్రం లో ఉన్నది ప్రజా ప్రభుత్వం. ఎవరో కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు.. ప్రజలు మాకు ఎన్నిరోజులు అవకాశమిస్తే అన్ని రోజులు అధికారం లో ఉంటామన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మంచిని కొనసాగిస్తాం దావోస్‌లో వచ్చిన పెట్టుబడులపై బిఆర్‌ఎస్ వ్యాఖ్యలు అర్థరహితమని శ్రీధర్‌బాబు విమర్శించారు. ప్రజా శ్రేయస్సు కోసం ,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కొన్ని పనులను కొనసాగిస్తుంటాయి. అలాగని ఆ పని మేమే చేశామని బిఆర్‌ఎస్ చెప్పుకుంటే అవివేకమౌతుందని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. బైపాస్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శాలువాలు పూలమాలతో శ్రీధర్ బాబును సత్కరించారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం..



**జగిత్యాల, జనవరి 24 (నినాదం న్యూస్)**
ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అంటూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం బాలికలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ అంగన్వాడి టీచర్లు బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు సంపూర్ణ సాధికారతను ఇవ్వాలని,వారికి సమాన అధికారాలు, సమాన అవకాశాలు ఇచ్చినప్పుడే సమాజంలో సగమైన మహిళలు అన్ని రంగాలలో ముందుంటారని తెలిపారు. ఆడపిల్లల పట్ల ఎలాంటి విచక్షణ చూపించకుండా వారిని చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, యతీశ్వరి, నీలవేణి, రజని, అంజమ్మ, కళావతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్, జనవరి 24 (నినాదం న్యూస్)**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో వచ్చే నెల ఫిబ్రవరి 5,6 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలంగాణ చౌక్ లో చలో ఢిల్లీ పోస్టర్ బుధవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వచ్చేనెల ఐదు ఆరు తేదీలలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని దేశవ్యాప్తంగా జనగణనలో కుల గణన చేపట్టాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా బీసీలకు సరైన ప్రాధాన్యత రాజకీయంలో, విద్యా,ఉద్యోగ రంగాలలో చాలా వెనుకబడి ఉన్నారన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ ఒక బీసీ బిడ్డ ఉన్నందున జన గణనలో కుల గణన ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.



పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా ఆర్ కృష్ణ అన్న నాయకత్వంలో అన్ని బీసీ కుల సంఘాలు ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ మాట్లాడుతూ హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 5,6 తేదీన కులాలకతీతంగా పాల్గొని పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్లగోని శ్రీనివాస్, నగర అధ్యక్షులు అనుమాస నితిన్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, కరీంనగర్ మండల అధ్యక్షులు బెల్లం నరేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ మారుతి,సంగం నాయకులు దేవేందర్,వెంకటేష్, దినేష్, రమేష్,కార్తీక్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నిత్యవసర వస్తువులు దగ్ధం...

- రూ. 2లక్షల ఆర్థిక నష్టం...



**జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన రామడుగు సంపత్ రావు అనే రైతు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో ఉన్న రూ 2 లక్షల విలువైన వస్తువులు సామాగ్రి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. ఉదయం పొలం పనుల నిమిత్తం బయటకు వెళ్లగా ఇంతలోనే ఇంత దారుణం చోటు చేసుకుందని బాధితులు సంపత్ రావు, భాగ్య తెలిపారు. ఈ సంఘటనపై జమ్మికుంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు ఎల్ఈడి టీవీ రూ 30వేల నగదు తో పాటు బియ్యం ఇతర వస్తువులు నిత్యవసర సామాగ్రి దగ్ధం అయ్యాయి. ఆర్థికంగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని సంబంధిత అధికారులు ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ ఏకగ్రీవ నియామకం పట్ల సంబరాలు

**కరీంనగర్, జనవరి 24 (నినాదం న్యూస్)**
ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలుమూరు వెంకట్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీగా నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ నేడు ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మునిగంటి అనిల్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విలువలను నమ్మి ఎన్ ఎస్ యు ఐ వేదిక ద్వారా విద్యార్థి దశ నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పొన్నం ప్రభాకర్ కి నేడు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం అలాగే రాష్ట్ర ఎన్ఎస్యుఐ అధ్యక్షులు బల్మూరు వెంకట్ ని ఏకగ్రీవ ఎమ్మెల్సీగా నియమించడం జరిగింది. ఏఐసీసీ, పిసిసి ఆదేశాల మేరకు నిత్యం విద్యార్థి, యువత, ప్రజా సమస్యలపై పోరాడిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం కల్పిస్తుంది అనడానికి ఇది నిదర్శనం. సమాజాన్ని ఉద్ధరించాలనే ఆలోచనలు కలిగి ఉండి రాజకీయాలలో రాణించాలనుకునే విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సరైన వేదిక అని, కాంగ్రెస్ పార్టీలో చేరిన యువతకు తమ హక్కుల కోసం పోరాడే సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందని, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కరిగే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు శ్రీమతి



సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థి యువ నాయకుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యత కల్పించనుందని ధీమా వ్యక్తం చేస్తున్నాం అని అన్నారు. ముఖ్య అతిథులుగా కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంప్రసాద్, పండుగ సాయి, హరీష్ది, దిలీప్, విక్రమ్, అయాన్, రాజేష్, రంజిత్, విష్ణు, అజయ్, రామ్మోహన్, ఆచార్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారుల సమీక్ష సమావేశం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం న్యూస్)**
జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఎస్పీ రాహుల్ హెగ్డే అదనపు ఎస్పీ నాగేశ్వర రావు తో కలిసి అధికారుల నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ కేసుల నమోదు ,దర్యాప్తు పెండింగ్ కేసులు, కోర్టు విధులు, కేసులలో శిక్షల అమలు లాంటి అంశాలపై చర్చించి సూచనలు చేశారు. ముఖ్యంగా మహిళ సంబంధిత కేసులలో అలసత్వం చూపకూడదని మహిళా బాధితులకు త్వరితగతిన



న్యాయం జరగాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి నాగభూషణం ,ప్రకాష్, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, రాజేష్, మహేష్, సిఐలు శివశంకర్, రాజశేఖర్, మురారి, రాము, వీర రాఘవులు ఎస్సైలు పాల్గొన్నారు.

## పీవీ హుజురాబాద్ జిల్లా సాధన సదస్సుకు తరలిరండి

- పీవీ జిల్లా సాధన జేఏసీ

**జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్)**
ఈ నెల 28వ తేదీ ఉదయం 10 గం.లకు హుజూరాబాద్ సిటీ సెంట్రల్ హాల్ లో హుజూరాబాద్ జిల్లా సాధన సదస్సు ఏర్పాటు చేయడమైనది, ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొ. కోదండరాం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధన రథ సారథి గారు హాజరై పి వి జిల్లా సాధన ద్వార విద్యార్థులకు, నిరుద్యోగులకు, వ్యాపారులకు, రైతులకు జిల్లా



కేంద్రం ద్వారా అన్నిరకాల సేవలు అందుబాటులోకి రావడం కోసం దిశ, నిర్దేశం చేస్తూ గొప్ప సదస్సు నిర్వహిస్తున్నందున ఇట్టి కార్యక్రమానికి హుజూరాబాద్, కమలాపూర్, ఇళ్ళంధకుంట, వీణవంక విద్యార్థులు, నిరుద్యోగులు, మేదావులు, సామాజిక, రాజకీయవేత్తలు,వ్యాపార వర్గాలు,పాల్గొని విజయవంతం చేయాలని పి వి జిల్లా సాధన జే ఏ సి కన్వీనర్ బిమోజు సదానందం, జెఎసి నాయకులు వేల్పుల రత్నం, గౌడిషెట్టి వెంకట్రాజం,ప్రభాకర్,ఆలేటి రవీందర్, రాం సారయ్య, జమ్మికుంట జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, దూడపాక శ్రీనివాస్, బోయిని నారాయణ, మాదాసు మొగిలి, వీరన్న, బొమ్మకంటి మల్లికార్జున్, తదితరులు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్లెక్సి ,కరపత్రాలు పంచుతూ కోరారు.

# విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ శిబిరంతో నాయకత్వ లక్షణాలు

- సేవాభావం పెంపొందుతాయి
- చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ విజేందర్ రెడ్డి

**జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్)**
విద్యార్థులలో నాయకత్వపు లక్షణాలు, సేవాభావం పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ విజేందర్ రెడ్డి అన్నారు.. జమ్మికుంట పట్టణానికి చెందిన చాణక్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని జమ్మికుంట మండలంలోని మాచినపల్లి, ఎడ్లపల్లి గ్రామాలలో బుధవారం కళాశాల డైరెక్టర్ విజేందర్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలతో గ్రామీణ లను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. పల్లె వాసులకు పారిశుద్ధ్యం వల్ల వచ్చే వ్యాధులు ప్రబలకుండా తగు సూచనలు ఇవ్వాలని,మూడ నమ్మకాల నిర్మూలలతో పాటు వాళ్ళని పలు అంశాల్లో చైతన్య పరచాలని సూచించారు..ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాచినపల్లి సర్పంచ్ బొజ్జం కల్పనా - తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం మాచినపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ శిబిరంలో గ్రామంలో సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. మాచినపల్లి ఎంపిటిసి రాజురావు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలలో సేవలందించే కార్యక్రమంలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు ఇతరులకు సేవ చేసే తత్వం పెరుగుతుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డబ్బేట విజయ




- రవీందర్, కళాశాల డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, శివ, కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయి కృష్ణ, సతీష్, అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణ సబ్ డివిజన్ స్థాయి నేర సమీక్ష సమావేశం

- పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్



**కరీంనగర్, జనవరి 24 (నినాదం న్యూస్)**
కరీంనగర్ లోని టౌన్ ఏసీపీ సబ్ డివిజన్ స్థాయి నేరసమీక్ష సమావేశాన్ని బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, టౌన్ ఏసీపీ కార్యాలయంనందు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ, టౌన్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగులో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాటిల్లో పెండింగ్ లకు గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని దర్యాప్తు జరిపి ముగించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లు పిటిషన్ మేనేజ్మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి కేసులైనా నెలల తరబడి పెండింగ్ లో ఉంచకూడద న్నారు. వీలైనంత త్వరగా సాక్షాదారాలను సేకరించి సంబంధిత కేసులను పూర్తి చేయాలనీ సూచించారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతోపాటు, ఆర్థిక నేరాలు, భూతగాధాలు, అక్రమంగా భూ ఆక్రమణ, రౌడీషీటర్స్ పై నిఘా, పెండింగ్ వారెంట్ ల అమలు , మొదలగు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు నరేందర్ టౌన్ డివిజన్ , విజయ్ కుమార్ సీసీఆర్బి , ఇన్స్పెక్టర్లు సరిలాల్ వన్ టౌన్, వెంకటేష్ టూ టౌన్, శ్రీనివాస్ త్రీ టౌన్, శ్రీలత మహిళ పోలీస్ స్టేషన్ ఇతర సబ్ ఇన్స్పెక్టర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడ్తిదారుల సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

- ఆడ్తిదారుల, వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...
- ఆడ్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు...



**జమ్మికుంట, జనవరి 24 (నినాదం న్యూస్)**
అడ్తీదారుల, ఖరీదు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు. జమ్మికుంట అడ్తిదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం జమ్మికుంట ఆడ్తిదారులు ఖరీదు వ్యాపారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆడ్తిదారుల సంఘం అధ్యక్షులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అడ్తీదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావుని గౌరవ అధ్యక్షుడు పాకాల రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గౌడ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గుత్తి కుమారస్వామి కోశాధికారి రావికంటి సత్యనారాయణ ఇతర పాలకవర్గ సభ్యులను జమ్మికుంట ఆడ్తిదారులు వ్యాపారులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ%న% సందర్భంగా రక్తదారుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వరరావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న అడ్తిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు బచ్చు భాస్కర్ ముక్క శివన్న బచ్చు వీరన్న ముక్క నారాయణ నగునూరి రవీందర్ రావికంటి బాబన్న, శ్యామ్ అడ్తీ దారులు తదితరులు పాల్గొన్నారు.

## బొడిగే శోభను పరామర్శించిన కేటిఆర్



**కరీంనగర్, జనవరి 24 (నినాదం న్యూస్)**
ఇటీవల మృతి చెందిన, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ భర్త గాలన్న మృతి చెందగా వారి స్వగ్రామం సైదాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లిలో శోభక్క ను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, వొడితెల సతీష్ బాబు, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోదాడ పిఎసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

**కోదాడ, జనవరి 24 (నినాదం న్యూస్)**
పట్టణంలోని పిఎసిఎస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం నేడు నిర్వహించనున్నారు. ఇప్పటికే మండల పరిధిలోని చిమ్మిరియాల పిఎసిఎస్ సొసైటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, మిగిలిన కోదాడ పిఎసిఎస్ సొసైటీని తన ఖాతాలో వేసుకోవడం కోసం అధికార పార్టీ పావులు కదుపుతుంది. గత కొన్ని రోజుల క్రితం పదిమంది డైరెక్టర్లు డిసీఈఓ కి అవిశ్వాసం కోసం వినతిపత్రం అందించారు. అధికార పార్టీ పంతం నెగ్గించుకుంటుందా లేదా అనేది వేచి చూడాలి. కాగా పిఎసిఎస్ చైర్మన్ గా గుడిబండ గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి బరిలో ఉన్నట్లు తెలిపారు.



## మధుమేహ వ్యాధిగ్రస్తులు

# ఈ జ్యూస్‌ను తాగవచ్చా..

**ఎవరికైనా మధుమేహం ఒక్కసారి వచ్చిందంటే చాలు. జీవితంలో అది ఎప్పటికీ కూడా పోదు. అది సంభవించడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది జీవనశైలి అని చెప్పవచ్చు. అలాగే బిజీ లైఫ్, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి లోనవడం లాంటి కారణాల వలన కూడా మధుమేహం వస్తుంది. అయితే షుగర్ వ్యాధిని చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు. ఇక మధుమేహం బారిన పడ్డామని 90 శాతం మందికి ముందుగానే అస్సలు తెలియదు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు కూడా సూచిస్తున్నారు.**



ముఖ్యంగా శీతాకాలంలో నారింజ లాంటి పండ్ల రసాలను మధుమేహ వ్యాధిగ్రస్తులు తాగవచ్చా లేదా అన్న సందేహం చాలా మంది షుగర్ పేషంట్లలో ఉంటుంది. అయితే దాని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.. మామిడిపండు తినాలంటే వేసవికాలంలో ఎదురుచూసినట్లే ఆరంజ్ తినాలన్నా కూడా శీతాకాలం కోసం ఎదురుచూడాల్సిందే. అయితే నారింజ పండులో మన శరీరానికి కావాల్సిన విటమిన్స్ ఉంటుంది.

ఇది చర్మాన్ని, జుట్టుకు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చలికాలంలో ఉన్నారని పండ్లను తీసుకోవడం వలన రోగనిరోధక వ్యవస్థ బలపడు తుంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు దీన్ని తినవచ్చా లేదా అన్న విషయానికొస్తే చలికాలంలో ఆరంజ్ తాగడం మంచిది కాదంటున్నారు ఎండ్రోక్రాలజిస్టులు. ఎందుకంటే ఈ జ్యూస్ లో గ్లైసమిక్స్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వలన షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎలాంటి హాని కలగచేయదు.

దీని కారణంగా చక్రస్థాయి పెరగదు. అయినప్పటికీ కూడా డాక్టర్ల సలహా పై మాత్రమే ఈ జ్యూస్ తాగాలని చెబుతున్నారు.ఎందుకంటే పండ్ల రసం తాగడం వలన శరీరంలో గ్లూకోస్ లెవెల్స్ మరింత దిగజారుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఆరెంజ్ జ్యూస్ తాగే బదులుగా నేరుగా నారింజ పండును తింటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నేరుగా తింటే ఫైబర్ అందుతుంది.

అవని

# బెల్లంతో ఎన్ని లాభాలో..

**ఈ మధ్యకాలంలో చాలామంది పంచదారకి అలవాటు అయిపోయారు. ఒకప్పుడు తీపి అంటే కేవలం బెల్లం వాడేవారు. పంచదార పక్క రిఫైండ్ ఆహారం. దీన్ని పోషకాలని తొలగిపోయి, రుచి మాత్రమే మిగిలేలా శుద్ధి చేసిన పదార్థాన్ని చక్కెర అంటారు.కానీ బెల్లం మాత్రం అలా కాదు. బెల్లం లో పీచు పదార్థం ఉంటుంది. ఇది జీర్ణాశయానికి సహాయపడుతుంది. అలాగే మలబద్ధకంతో బాధపడుతున్నట్లయితే మలబద్ధకం నుండి కూడా ఉపశమనం లభిస్తుంది.**





బెల్లంలో జింక్, సెలీనియం ఉండడం వలన ఒంట్లోని వ్యర్థాలను వదిలించే డిటాక్స్ లా కూడా పనిచేస్తుంది. దీంతో కాలేయాన్నిఆరోగ్యంగా ఉంచుతుంది. కఫ సంబంధ వ్యాధులకు చెక్ పెట్టి, ఊపిరితిత్తులకు బెల్లం బాగా మేలు చేస్తుంది. ముఖ్యంగా శీతాకాలం నీటిలో ఒక చెంచాడు బెల్లం తీసుకుంటే జలుబు, దగ్గు, గొంతునొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. దీనికి వెంటనే చల్లబరిచే గుణం కూడా ఉంటుంది. కాబట్టి బెల్లం పాకం తాగమని సూచిస్తూ ఉంటారు. ఇక బెల్లాన్ని రామనవమికి కూడా ఓ సాంప్రదాయంగా మార్చారు అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇక బెల్లంతో పాటు కాస్త అల్లం, నువ్వులు, నెయ్యి కలిపి మిఠాయి తయారు చేసుకుంటే చాలా రుచికరంగా ఉంటుంది. దీంతో కీళ్ల నొప్పులుకూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.



ఇక బెల్లం లో ఐరన్ లాంటి పోషకాలు కూడా ఉంటాయి.ఇవి రక్తపోటును తగ్గించే గుణం కలిగి ఉంటాయి. అలాగే రక్తాన్ని శుద్ధి చేసే లక్షణం కూడా ఉంటుంది. ఇక కడుపు ఉబ్బరంతో బాధపడుతున్నట్లయితే బెల్లం తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. ఇక భోజనం తర్వాత మిఠాయి తీసుకునే అలవాటు ఉన్నవారు చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకుంటే చాలా మేలు జరుగుతుంది. ఇక షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు మాత్రం దీనికి దూరంగా ఉండటమే మంచిది.

### కెనరా బ్యాంక్

## కళ్లు చెదిరే లాభాలు..

### పెరిగిన ఆస్తుల ఆరోగ్యం..




దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీల త్రైమాసిక ఫలితాల జాతర కొనసాగుతోంది. ఇన్వెస్టర్లు ప్రస్తుతం కంపెనీలు ప్రకటిస్తున్న ఆర్థిక ఫలితాలను పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ రంగ రుణదాత కెనరా బ్యాంక్ నేడు 2023-24 ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి రూ.3,656 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతంలో రుణదాత నికర లాభంలో రూ.2,881.52 కోట్లతో పోలిస్తే 26.87 శాతం పెరిగుదలను నమోదు చేసింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 5.89 శాతంతో పోలిస్తే బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 4.39 శాతానికి తగ్గాయి. త్రైమాసికంలో నికర ఎన్పీఏ 1.32 శాతంగా ఉంది.

మార్కెట్లు ముగిసే సమయంలో కెనరా బ్యాంక్ షేర్లు ఎన్ఎస్ఈలో రూ.455.10 వద్ద ముగిసింది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 9.50 శాతం వృద్ధితో రూ.9,417 కోట్లుగా ఉంది. నికర వడ్డీ మార్జిన్ 9 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 3.02 శాతానికి చేరుకుంది. గ్లోబల్ డిపాజిట్లు రూ.12,62,930 కోట్లుగా ఉండగా.. అడ్వాన్స్‌లు రూ.9,50,430 కోట్లతో ప్రభుత్వ రంగ రుణదాత ప్రపంచ వ్యాపారం డిసెంబర్ 2023 నాటికి 9.87 శాతం పెరిగి రూ.22,13,360 కోట్లకు చేరుకుంది.

కెనరా బ్యాంక్ రిటైల్ లెండింగ్ పోర్ట్‌ఫోలియో ఏడాది ప్రాతిపదికన 12.14 శాతం వృద్ధితో రూ.1,53,640 కోట్లకు పెరిగింది. హౌసింగ్ లోన్ పోర్ట్‌ఫోలియో 12.07 శాతం పెరిగి రూ.91,800 కోట్లుగా నిలిచింది. డిసెంబర్ 2023 నాటికి వ్యవసాయం %ь% అనుబంధ కార్యకలాపాలకు అడ్వాన్స్‌లు 19.26 శాతం పెరిగి రూ.2,42,470 కోట్లకు చేరుకున్నాయి. జనవరి 1 నాటికి బ్యాంక్ దేశవ్యాప్తంగా 9585 శాఖలను కలిగి ఉంది. అలాగే 10463 ఏటీఎంలను కలిగి ఉంది. అలాగే బ్యాంక్ లండన్, న్యూయార్క్ %ь% దుబాయ్‌లలో 3 విదేశీ శాఖలను కూడా కలిగి ఉంది.

### కేంద్రం కొత్త స్కీమ్..

## సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు

# అయ్యే ఖర్చు ఎంతో తెలుసా?

**అయోధ్య నుంచి తిరిగి వచ్చిన వెంటనే ప్రధాని మోదీ, ప్రధానమంత్రి సూర్యోదయ యోజన స్కీమ్ అనౌన్స్ చేశారు. కోటి ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రకటించారు.**



ఇప్పుడు భారత్‌లో గ్రీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌పై, ముఖ్యంగా సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్‌లపై ఆసక్తి పెరుగుతోంది. అయితే ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని పరిశీలిస్తే.. సోలార్ విద్యుత్తు వినియోగం, ప్రాజెక్టుల పురోగతి తక్కువగానే ఉంది. దేశంలో ప్రస్తుతం 700,000- 800,000 గృహాలు మాత్రమే సోలార్ విద్యుత్తును వినియోగిస్తున్నాయి. భారతదేశంలో రూఫ్‌టాప్ సోలార్ (RTS) కపాసిటీ 2016 నుంచి 2.7 GWకి పెరిగింది. మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (MNRE) రూఫ్‌టాప్ సోలార్ ప్రోగ్రామ్ ఫేజ్-II కింద 40 GW రూఫ్‌టాప్ సోలార్‌ను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన (PMSY), ఈ లక్ష్యాలకు తోడ్పాటు అందిస్తుందని భావిస్తున్నారు.

అయితే అవగాహన పెరగడం, ఈజీ RTS ఫైనాన్స్ కారణంగా పెరుగుదల కనిపిస్తోంది. క్రెడిట్ ఫెయిర్ వంటి కంపెనీలు, RTS కోసం 8-10% వడ్డీకి వ్యక్తిగత రుణాలను అందజేయడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలకు దోహదపడాలని భావిస్తున్నాయి. ఈ పథకం అమలు, రుణ సాయాలు, ఖర్చులకు సంబంధించి ఫిన్‌టెక్ కంపెనీ క్రెడిట్ ఫెయిర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ వికాస్ అగర్వాల్ 'బిజినెస్ టుడే'కు తెలిపిన వివరాలు చూద్దాం.

**లక్ష్యం ఎంత దూరంలో ఉంది?**

ప్రస్తుతానికి సుమారు 7-8 లక్షల కుటుంబాలు సోలార్ వినియోగిస్తున్నాయి. క్రెడిట్ ఫెయిర్, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వచ్చే ఐదేళ్లలో 1 మిలియన్ రెసిడెన్షియల్ రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌లకు సహకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఫోటోవోల్టాయిక్ ప్యానెల్స్, లేదా రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లను మెయిన్ పవర్ సప్లైకి కనెక్ట్ చేయడం ద్వారా, గ్రిడ్-కనెక్టెడ్ విద్యుత్‌పై ఆధారపడటం తగ్గుతుంది. దీంతో విద్యుత్తు ఖర్చులు తగ్గుతాయి. వచ్చే ఐదేళ్లలో 40 గిగావాట్ల యాన్యువల్ పవర్ జనరేషన్‌ను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, 2.2 గిగావాట్లను మాత్రమే ఇళ్లలో అమర్చారు. లక్ష్యంలో 70% నెరవేరలేదు.

**ఎంత ఖర్చు అవుతుంది?**

3KW- 5KW సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టలేషన్‌కు రూ.2.20 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ వ్యయాన్ని నెలకు దాదాపు రూ.4000-రూ.5000 EMI చెల్లిస్తూ తీర్చుకోవచ్చు. విద్యుత్ బిల్లులకు సమానమైన మొత్తాన్ని చెల్లిస్తూ, ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చు. క్రెడిట్ ఫెయిర్ అందించే సులభమైన ఫైనాన్సింగ్ ఆప్షన్లు వినియోగదారులకు ప్రక్రియను మరింత అందుబాటులోకి తెచ్చాయి.

ప్రభుత్వ రాయితీలు ఖర్చును మరింత తగ్గిస్తాయి. గ్రిడ్ విద్యుత్ టారిఫ్ రేట్లు, ఆర్థిక ప్రోత్సాహకాలు, నెట్ మీటరింగ్ వంటి అంశాలు రీపేమెంట్‌కి దోహదం చేస్తాయి. నెట్ మీటరింగ్ ఉత్పత్తి చేసిన మిగులు విద్యుత్తుని తిరిగి గ్రిడ్‌లోకి మళ్లించడానికి అవకాశం ఉంటుంది. దీని కారణంగా మొత్తం విద్యుత్ బిల్లు తగ్గుతుంది.

**ప్రభుత్వ రాయితీలు**

రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌లకు ప్రభుత్వం సబ్సిడీలను అందిస్తుంది. 10kW కెపాసిటీ వరకు ఉన్న సిస్టమ్‌లకు రూఫ్‌టాప్ సోలార్ ప్రోగ్రామ్ ఫేజ్-II కింద కిలోవాట్‌కు రూ.9,000 నుంచి రూ.18,000 వరకు ఇస్తుంది. 10kW సామర్థ్యం కంటే ఎక్కువ ఉన్న సిస్టమ్‌లకు సబ్సిడీ మొత్తం ఫిక్స్‌డ్‌గా రూ.1,17,000 ఉంటుంది. డిజిటల్ లెండర్స్ స్థానిక ఇన్‌స్టాలర్‌లతో భాగస్వామ్యం చేయడం ద్వారా ఇన్‌స్టాలేషన్ ప్రాసెస్‌ను సులభతరం చేయడంలో పాత్ర పోషిస్తున్నారు. క్విక్, ఈజీ లోన్‌లు అందిస్తున్నారు. ఉదాహరణకు, క్రెడిట్ ఫెయిర్ కంపెనీ 2300 రూఫ్‌టాప్‌లకు ఆర్థిక సహాయం చేసింది, దాదాపు రూ.12 కోట్ల వార్షిక విద్యుత్ ఖర్చులు, 13,000 టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించడంతో సమానం.

నినాదం మార్కెట్

## కొనసాగుతున్న లే ఆఫ్స్ పర్వం

**తాజాగా ఈ కామర్స్ సంస్థ 'ఈ బే' లో కూడా..**




ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగులకు ఉద్వాసన పలికే కార్యక్రమం కొనసాగుతోంది. తాజాగా ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఈబే కూడా 1,000 ఉద్యోగాలను తొలగించబోతోంది. ఇది దాని పూర్తికాల శ్రామిక శక్తిలో 9 శాతం ఉంటుంది. ఆదాయం కన్నా ఖర్చులు పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఇ-కామర్స్ సంస్థ 'ఈ బే' వెల్లడించింది.

తప్పని సరి నిర్ణయం

ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ, మార్కెట్ సవాళ్లతో నిండి ఉందని, ఈ పరిస్థితుల్లో వ్యయ పరిమితిపై దృష్టి పెట్టడం అవసరమని భావించామని ఈ బే తెలిపింది. "మేము మా వ్యూహానికి వ్యతిరేకంగా, మా లక్ష్యానికి దూరంగా వెళ్తున్నాం. మా మొత్తం ఉద్యోగుల సంఖ్య, ఖర్చులు మా వ్యాపారం యొక్క వృద్ధిని అధిగమించాయి. "దీనిని పరిష్కరించడానికి, ఎండ్-టు-ఎండ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా వినియోగదారుల అవసరాలను మెరుగ్గా తీర్చడానికి మేము కొన్ని సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నాము" అని ఈ బే ప్రకటించింది.

3 మిలియన్ డాలర్ల జరిమానా

అమెరికాలోని మసాచుసెట్స్ లో వేధింపులు, నిఘా ఆరోపణలపై దావా వేసిన జంటకు 3 మిలియన్ డాలర్ల జరిమానా చెల్లించడానికి ఈ-కామర్స్ దిగ్గజం ఈబే అంగీకరించిందని సిబిఎస్ న్యూస్ నివేదించింది. జనవరి 11 న యుఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ జస్టిస్ ఈ తీర్పును వెలువరించింది.

## బజాజ్ ఆటో క్యూ3 ఫలితాలు..

### 37 శాతం పెరిగిన నికర లాభం

ప్రముఖ త్రిచక్ర వాహనాల తయారీ సంస్థ బజాజ్ ఆటో డిసెంబర్ 2023 త్రైమాసికంలో టాప్ బ్రోకరేజీ సంస్థలు చేసిన అంచనాలను మించింది.37 శాతం నికర లాభం వృద్ధిని నమోదు చేసింది.త్రైమాసిక ఫలితాల్లో బజాజ్ ఆటో నికర లాభం 37 శాతం పెరిగి రూ. 2,042 కోట్లుగా నమోదైంది. మూడో త్రైమాసికంలో బజాజ్ ఆటో కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 26 శాతం పెరిగి రూ.12,113.51 కోట్లుగా నమోదైంది.

2023 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బజాజ్ ఆటో నికర లాభం 32 శాతం పెరుగుతుందని బ్రోకరేజీలు, మీడియా పోల్స్ అంచనా వేశాయి. అయితే ఈ త్రైమాసికంలో లాభాల మార్జిన్లు అంచనాలను మించిపోయాయి.గత ఏడాది ఇదే త్రైమాసికంలో బజాజ్ ఆటో రూ.1,491 కోట్ల నికర లాభాన్ని, కార్యకలాపాల ద్వారా రూ. 9,315 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. మార్చి 2024 తో ముగిసే ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో బజాజ్ ఆటో యొక్క ఇబిటా 36.8% పెరిగి రూ. 2,430 కోట్లకు చేరుకుంది.కాగా బజాజ్ ఆటో షేర్ ధర బుధవారం స్టాక్ మార్కెట్లో 1.55 శాతం పెరిగి రూ. 7,205.75కు చేరుకుంది.



# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి..
- జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్





**సుల్తానాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్):** బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ జే.అరుణశ్రీ,అదనపు కలెక్టర్ శ్యా మ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ మేర కు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని,ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమా నంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.మనకు అందు బాటులో ఉన్న అవకాశాలను సమర్ధవంతంగా వినియోగించు కుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని,బాలికలు ఈ రం గంలో రాణించలేరు అనేఅపోహలను తొలగిం చే దిశగా ఇక్కడ ఉన్న బాలికలంతా విద్య,వై ద్యం, క్రీడలు,సాంస్కృతిక, మొదలైన వివిధ అ న్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని క లెక్టర్ ఆకాం క్షించారు. చిన్న వయసులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకో వాలని, నిర్దేశించుకున్న ల క్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని సూచించా రు.నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియో గించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు గా,ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు,క్రీడాకారులు గా,వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాల ని అని అన్నారు.అనంతరం స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ మనకు ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయికిచేరుకు నేందుకు కృషి చేస్తూనే బేసిక్ ఎడ్యుకేషన్ సాధిం చాలని అన్నారు.సమాజంలోమహిళలు మాన సికంగా అధికంగా దృఢంగా ఉంటారని,అదే ధృ డత్వంతో ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయి కి చేరుకునే విధంగా కృషి చేయాలని సూచించా రు.అలాగే అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం ఉన్న భవనం ఒకే రోజులో నిర్మించ లేదని,పక్కా ప్రణాళిక సిద్ధం చే సుకుని 3 సంవత్సరాలు కృషి చేయడం వల్ల మ నం ఉన్న భవనం ప్రస్తుత రూపం సంత రించు కొందని, అదేవిధంగా రాబోయే ఐదు,పది సంవ త్సరా లలో మనం ఏ స్థాయిలో ఉండాలనుకు న్నామో నిర్దేశించుకుని దాని సాధ న దిశగా కృషి చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరికి ప్రపంచంలో ఒకే సమయం అందుబాటులో ఉంటుందని, స మయాన్ని ఎవరైతే సమర్ధవంతంగా వినియోగిం చుకుంటారో వారే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు.మనకు అందుబాటు లో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుం టూ బాగా చదువుకొని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాలని అన్నారు.జాతీయ బాలిక దినోత్స వం వేడుకలలో బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు,బాల్య వివాహంపై చేసిన స్కిట్ ను విద్యార్థినులతో కలిసి కలెక్టర్ తిలకించారు. అ నంతరం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటోలు,బహుమతు లను కలెక్టర్ అందజేశారు.సమీకృత జిల్లా కలెక్టర్ ఆవరణలో విద్యా ర్థినులతో కలి సి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, సిడబ్ల్యుసి చైర్మన్ శ్రీధర్, సిడిపిఓలు కవిత,స్వరూప రాణి,డి. ఆర్.బి. సుగుణ, డిహెచ్ఈడబ్ల్యూ. కోఆర్డినేటర్ ద యా అరుణ,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, సి. హెచ్.ఎల్ కోఆర్డినేటర్ ఉమా, జెండర్ స్పెషలిస్ట్ జే.సుచరిత, సి. హెచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి,అకౌంటెంట్ ఎం. స మత, అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పక్ష నేతలతో సమావేశం



**మంథని జనవరి 24 (నినాదం న్యూస్):** మంథని ఆర్డీవో హనుమా నాయక్ రాజకీయ పక్ష నేతలతో సమావేశం నిర్వహిం చారు. బుధవారం మంథని పట్టణం రెవెన్యూ డివిజన్ కార్యాల యంలో ఆర్డిఓ హనుమా నాయక్ వివిధ పార్టీల నాయకులు, మంథని నియోజకవర్గంలోని 10 మండలాల తహసిల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ హనుమా నాయక్ ఓటర్ నమోదు పైన ప్రత్యేక అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమ్మక్క సారలమ్మ జాతరలో దుకాణాలకు వేలం పాటలు

**జాతర కమిటీ చైర్మన్ మూల హరీష్ గౌడ్...**

**సుల్తానాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్):** నారాయణపూర్ సమ్మక్క సారలమ్మ జాతరలో దుకాణాలకు వేలంపాట నిర్వహిస్తు న్నామని జాతర కమిటీ చైర్మన్ మూల సతీష్‌గౌడ్,ఈవో సదానందం తెలియజేశారు. సుల్తానాబాద్ మండలంలోని నారా యణపూర్‌లో రెండేళ్లకోసారి నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకుఈనెల29న సోమవారం(గ్రామపం చాయతీ ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్న ట్లు జాతర కమిటీ చైర్మన్ మూల హరీష్‌గౌడ్, కార్యనిర్వహణ అధికారి బిసదయ్య ప్రకటనలో తెలి పారు.సమ్మక్క సారలమ్మజాతరలో కొబ్బరికాయలు బెల్లం, కోళ్లు, శీతలపానీయాలు ,కేశ ఖండనం, పులిహోర లడ్డు టెం డర్‌లో పాల్గొనేవారు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు .

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మెడికల్ క్యాంపు..

**మెడికల్ క్యాంపుకు విశేషమైన స్పందన**
**మంత్రికి శుభాకాంక్షలు వెల్లువ**



**మంథని, జనవరి 24 నినాదం న్యూస్):** మాట ఇచ్చినట్లుగానే ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపును బుధవారం ఏర్పాటు చేయించారు. ఈ మెడికల్ క్యాంపును మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ పర్యవేక్షించారు. వైద్యులు సృజన్ ఆధ్వర్యంలో కాకర్ల పల్లె గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరీక్షించారు. 57 మందికి జ్వరం ఉన్నట్లుగా వైద్యులు గుర్తిం చారు. వారికి వైద్యులు సృజన్ సరైన మందులు పంపిణీ చేసి, జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. మాట ఇచ్చినట్లుగానే మంత్రి శ్రీధర్ బాబు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయించి, ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు గ్రామస్తులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండారి ప్రసాద్, పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలి

**జిల్లా ఎస్పీ సురేష్ కుమార్**





**సిర్పూర్, జనవరి 24(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ ఐపిఎస్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పోలీస్ అధికారులతో శాంతి భద్రతలపై నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ....సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషిచేసి, ప్రజలకు ఎల్లవేళలా అందుబా టులో ఉండాలన్నారు. ప్రొయా క్టీవ్(క్రియాశీలకం), ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బందికి ఎప్పటికపుడు ఎస్.హెచ్.ఓ లు సరైన సూచనలు ఇస్తూ వారికి విధు లపై సరైన అవగాహన చేస్తూ, ఎం చేయాలో క్లుప్తంగా తెలిసేలా చూడాలి. పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా అమలు చేయాల్సిన 5`S (5 ఎస్) ఇంప్లిమెంటేషన్ చేయాలనీ సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగు రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి ప్రమాదానికి గల కారణాలను కనుగొని, మరల ప్రమాదాలు జరగకుండా నివారణకు కృషి చేయాలన్నా రు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళ పట్ల చిన్న పిల్లల పట్ల అసభ్య కరంగా ప్రవర్తించే వారిని , మానసికంగా, శారీరకంగా హింసిం చే వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయాలి అని తెలిపారు. జాతీయ లోక్అదాలత్‌లో భాగంగా కోర్టులలో ఉన్న కేసులను రాజీమార్గం దిశగా కృషిచేసి, బాధితు లకు సత్వర న్యాయం అందించిన పోలీస్ అధికారులకు సిబ్బం దికి ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేశారు. సమీక్ష సమావే శంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర రావు, కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్, డిసిఆర్బి డిఎస్పి రమేష్ , టాస్క్ ఫోర్స్ ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, డిపిఓ అధికారులు, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని వినతి



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 24 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ భుజంగంకు పలువురు కౌన్సిలర్లు: బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బెల్లం పల్లిలో గత 4నెలలుగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగక పోవడం, అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంతో పట్టణ అభివృద్ధి కుంటుప డుతుందనివారన్నారు.బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికై కౌన్సిల్ సమా వేశాల్లో తీర్మానాలు జరగపోవడం వలన కొంత మంది పారిశు ద్ధ్య కార్మిక,నర్సరీ సిబ్బందిని గత కొన్ని రోజులుగా వారిని పను లకు రావద్దని మున్సిపల్ అధికారులు ఆదేశించారని, వెంటనే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల,నర్సరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక కౌన్సిలర్లును వారు ఆశ్రయిం చారని వారు తెలిపారు.మున్సిపల్ పారిశుద్ధ్య,నర్సరీ కార్మికుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరి నట్లు వారు తెలిపారు.బెల్లంపల్లి పట్టణంలో నెలకొన్న మున్సిపల్ సమస్యల పరిష్కారానికి, అదేవిధంగా కార్మికుల సమస్యలను చర్చించడానికి ఈనెల 27న కౌన్సిల్ సమావేశం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కోరినట్లు వారు పేర్కొన్నారు.

## బస్సు డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వహించరాదు: పెద్దపల్లి ఎంవిఐఏ శ్రీనివాసరావు



**మంథని జనవరి 24( నినాదం న్యూస్):** బస్సు డ్రైవింగ్ లో నిర్లక్ష్యం వహించరాదని పెద్దపెల్లి ఎం వి ఐ ఏ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మంథని బస్టాండ్ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయడం డ్రైవర్లకు చాలా కష్టంగా మారిందన్నారు. క్లిష్ట పరిస్థితులలో ఎంతో జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను గమ్యస్థా నాలకు సురక్షితంగా చేరవేయాలని ఆయన సూచించారు. మూల మలుపుల వద్ద జాగ్రత్తగా డ్రైవింగ్ చేయా లన్నారు. ఓవర్టేక్ చేసే టప్పుడు జాగ్రత్తగా ముందు వాహనం గమనించాలని సూచిం చారు. ఈ సందర్భంగా డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజే శారు. కార్యక్రమంలో మంథని డిపో మేనేజర్ రాజశేఖరం ఏఎంఎఫ్ రామస్వామి ఆర్ హెచ్ సి వెంకటేశ్వర్లు ఎస్ డి ఐ గోపాల్ బస్టాండ్ కంట్రోలర్ కేకే రెడ్డి తోపాటు బస్ డ్రైవర్ సోదరులు ఆటో డ్రైవర్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన మిర్చి రైతుల ఆందోళన



**సిర్పూర్, జనవరి 24(నినాదం న్యూస్):** కౌటాల మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం రాత్రి అకాల వర్షం సంభవిం చడంతో కల్లాల్లో ఆరబోసిన మిర్చి పంట తడిసి ముద్దయింది. మండలంలోని తాటి పెల్లి, గుండాయిపేట, వీర్దండి, మొగాడ్ దగడ్, గుడ్ల బోరి, విజయనగరం గ్రామాలలో కొందరు రైతులు ముందుగానే ఆరబోసిన మిర్చిపై తార్పాలిన్లు కప్పినప్పటికే గాలి వానకు లేచిపోయాయి. దీంతో కళ్ళాల్లో ఆరాబోసిన మిర్చి నీటిపాలైంది. ఆరుగాలం రైతులు పండించిన మిర్చి పంట తడిసి ముద్దవడం తో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరబోసిన మిర్చి తడిసి రంగు మారితే గిట్టుబాటు ధర రాదనీ క్వింటాల్‌కు అసలు ధర కంటే 3నుంచి 5 వేల వరకు ధర తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతు న్నారు. ప్రభుత్వం స్పందించి అకాల వర్షానికి తడిసి రంగు మారిన మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కు అందజేత



**సుల్తానాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామాని కి చెందిన సురువు శ్రీలత గత మూడు సంవత్స రాల క్రితం శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ లో రూ 12 వే ల శ్రీ లైఫ్ పాలసీ ని గాండ్ల శంకరయ్య ద్వారా తీ సుకుంది. గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుమార్తె అయిన నామిని గౌతమి కి ఒక లక్ష 76 వేలా చెక్కును అందజే శారు. ఈ సందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడు తూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే ఆ కుటుంబం వీదినపడకుండా ఆర్థికంగా కాపాడు తుద న్నారు. ప్రతి కుటుం బం ఆర్థిక భద్రత లో భాగంగా ఇన్సూరెన్స్ చేయించు కోవాలని కోరా రు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ,బోనస్ తో కలిపి డబ్బులు వస్తా యని వెల్లడించారు. ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎం తో కొంత దాచుకోవాలన్నారు. తాము నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకునే వారు, తనకు ఇన్సూరెన్స్ చేయించు కోవడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారన్నారు. జీవితంలో ఎప్పుడు కూడ జీవిత భీమా కలిగి ఉండాలి అని తెలిపా రు. ఈ కార్యక్ర మంలో శ్రీరామ్ ఏజీఎం అట్లా సు రేష్, డి ఎం చందా సతీష్, మేనేజర్ గుర్రం శివ కుమార్, కంపెనీ ఎక్స్‌క్యూ టివ్స్,అనిల్,శివ, ప్ర శాంత్ సర్పంచ్ పోలు అంజయ్య,వార్డ్ మెంబెర్స్ గరి గంటి కుమార్,వడ్లకొండ సతీష్,కంపెనీ డె వలప్మెంట్ ఆఫీసర్స్ గుజ్జు బుచ్చరావు,కర్రే కు మారస్వామి,ఓజ్జాశ్రీనివాస్,వడ్లకొండ వివేక్, జం గంశ్యామ్,బాలే శివప్రసాద్,అమ్ములరమేష్,దూ డం సతీష్, గరిగంటి సుమలత సేల్స్ ఆఫీసర్స్ గాండ్ల శంకరయ్య,మహిపాల్ రెడ్డి, గరిగంటి కు మార్ బాబు పాసేడ్ల రమేష్,బండ రాజు,షబ్బీ ర్,తడిగోపుల శ్రీనివాస్ఇన్సూరెన్స్ సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్....**
**నిర్లక్ష్యంతో రోడ్లపై చెత్త వేస్తే వెయ్యి రూపాయల జరిమాన ...,**



**సుల్తానాబాద్, జనవరి 24 (నినాదం న్యూస్):** చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ల క్ష్యం అని మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జు న్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు రోడ్లపై గాని,ము రుగు కాలువలలో చెత్తను వేస్తే జరిమాన తప్ప దని హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ బుధవారం ఉదయం పారిశుధ్య పను లను పరిశీలించామని, నూతనంగా ఏర్పడిన సుల్తానాబాద్ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సి ప ల్ గా తీర్చి దిద్దేందుకు కౌన్సిలర్లు అందరితో కలి సి సమిష్టి కృషి చేస్తున్నామని, మున్సిపల్ పరి ధిలో అన్ని వార్డులలో పరిశుభ్రంగా ఉండేలా ప్ర జలందరూ కృషి చేయాలని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్క గృహ దారులు తమ చు ట్టూ ప్రక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కో వాలని రోడ్లపై మురుగు కాలువలలో చెత్తను, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దని విధిగా తమ గృహాలలో వ్యర్థ పదార్థాలను నిలు వచేసి కాలనీలకు వచ్చే స్వచ్ఛ ఆటోలకి తడి చె త్తను వేరు చేసి రోజు వారీగా,పొడి చెత్తను ప్రతీ సోమవారం, శుక్రవారాలలో అందించాలని అ న్నారు. అలాగే స్వచ్ఛ ఆటో సిబ్బందికి ప్రతి నెల ఒక ఇంటికి విధిగా 50 రూపాయలు ఇవ్వాలని, ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామని తెలిపారు. నిత్యం ఆర్పీలు పర్యవేక్షిస్తారని చెత్త వేసిన వారి ఫోటోలను బంధించి వారి గృహాలకు మున్సిపల్ సిబ్బంది చేరుకొని జరిమానాలు విధిస్తారని ప్రజ లందరూ చెత్తరహితమున్సిపాలిటీగాతీర్చిదిదెం దు కు సహకారం అందించాలని కోరారు.ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు శా నిటరీ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్,జవాన్ ఆనంద్ లు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కరనికై వినతి



**మంథని జనవరి 24 (నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని బుధవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పిఏ ఆకుల చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలనీ అలాగే కార్మికుల అందరిని పర్మినెంట్ చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్లకొండ రాజయ్య,చిప్పకుర్తి చందు, సింగరపు, గట్టయ్య,మల్లేష్,అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షలో కాకతీయ విద్యార్థుల ప్రతిభ



**మంథని జనవరి 24 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలో కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 2023-2024 విద్యా సంవత్సరమునకు గాను ఆసియాలోనే అతిపెద్ద ఒలంపియాడ్ సంస్థ (SOF) వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ (NSO), ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్(IMO) లెవెల్ - I లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి NSO లో 37 మంది, IMO 79 మంది లెవెల్ - II కి అర్హత సాధించారు. లెవెల్ -I IMOలో 28 మంది Medal of distinctionలు, 41మంది Gold medal of excellence లు, NSOలో 63 మంది Gold medal of excellenceఅవార్డులు సాధించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ప్రోత్సహించిన పోషకులకు అభినందనలు తెలి పారు. పట్టణాలకు పరిమితమైన ఇలాంటి IIT, OLYMPIAD పోటీ పరీక్షలకు మారుమూల ప్రాంత విద్యార్థులు కూడా పాల్గొని పోటీ పడాలనే ఆకాంక్షతో విద్యార్థులకు ఆదిశగా విద్యనందించుచు మున్ముందు ఇలాంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా రూపకల్పన చేస్తామన్నారు. కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి స్రవంతి, పావనీలు పాల్గొన్నారు

## అంజనీపుత్ర సంస్థ డైరీ క్యాలెండర్‌ల ఆవిష్కరణ..



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 24 (నినాదం న్యూస్):** నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని,ప్రతిఒక్కరు నూతన ఆవిష్కరణలతో విరాజిల్లాలని అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండి పిల్లి రవిలు ఆకాంక్షించారు.బుదవారం సంస్థ ఆధ్వర్యంలో 2024 డైరీ,క్యాలెండర్‌లను చైర్మెన్ గుర్రాల శ్రీధర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతు క్యాలెండర్‌లు నిత్యం మనం దినచర్యను సూచిస్తాయని,ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగేందుకు దోహదపడ తాయన్నారు.క్యాలెండర్‌లు ఆధారంగా చాలా మంది ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారన్నారు.ఈ నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరికీ శుభం జరగాలని,అంతే కాకుండా నూతన ఆవిష్కరణలతో లాభాల బాటలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.సంస్థ సేవలను విస్తృతంగా నిర్వహిం చాలన్నారు.ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా వ్యాపార పరంగా అంజనీపుత్ర సంస్థ గుర్తింపు సాధించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటవ్ డైరెక్టర్ లు ఎస్ కిషన్,జి సంతోష్,సంస్థ డైరెక్టర్ లు,పలువురు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్




**సుల్తానాబాద్, జనవరి 24(నినాదం న్యూస్):**మండల కేంద్రంలోని ఇండి యన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ప్రశంసనీయమైన ఫలి తాలు సా ధించారు. బుధ వారం ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభలో ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్‌కు మార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఆంగ్ల భాషకు ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, పలు పోటీపరీక్షల విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందన్నారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీ క్షల సంస్థ అయిన ఎస్ఓఎఫ్ వారు నిర్వహింప బడిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ఐపీ ఎస్ పాఠశాలకు చెందినటువంటి ఏం సంచిత్ 1వ, ఆర్ విష్ణువర్ధన్ 2వ,ఎం సిరి చందన 6వ, పి విజ్ఞశ్రీ 7వ,బి శ్రీనిధి 10వ తరగతుల విద్యా ర్థులు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సెన్స్, ప్రశం సా పత్రాలను గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదు చే యాలని ఆకాంక్షించారు.విజేతలకు పుష్పగు చ్ఛాలను అందజేసి అభినందించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యా ర్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టా కోసం ఎదురుచూపులు..

- క్రమబద్ధీకరణ పనులు కొనసాగేనా..?
- జీవో నెంబర్ 76 తో ఇంటిపై పూర్తి హక్కు కల్పించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం..
- సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎంతోమంది డీడీలు చెల్లించిన వైనం..
- బ్యాంకులోను తీసుకోవాలన్న ఇంటి పట్టా ఎంతో అవసరం..
- అయోమయంలో ఇల్లందు పట్టణ వాసులు..



**ఇల్లెందు, జనవరి 24(నినాదం న్యూస్):** ఇంటికి క్రమబద్ధీకరణ పట్టాలు ఇల్లందు వాసులకు కలగా మారింది.నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 76 ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగేటట్టు కనబడడం లేదు.గత ప్రభుత్వ హయాంలో రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ విడుతల వారిగా పట్టాలను అందజేశారు.అదే సమయంలో దరఖాస్తు చేసుకుని కొంతమంది సార్వత్రిక ఎన్నికల ముందు ఇంటికి అబద్ధం పట్టాలకోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. సుమారు 1800 మంది దరఖాస్తు చేసుకోగా అధికారులు వాటిని పరిశీలించి సర్వేలు చేసి డీడీల రూపంలో డబ్బులు చెల్లించాలని సూచించారు.వారందరూ డిడి రూపంలో డబ్బులు చెల్లించి పట్టా కోసం ఎదురుచూస్తున్నారు.ఇంతలోనే ఎన్నికల సమీపించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టింది.దీంతో పట్టాల కోసం డీడీలు చెల్లించిన దరఖాస్దారులు 8 నెలలుగా వేచి చూస్తున్నారు.ఇది ఇలా ఉండగా అధికారుల వద్దకు వెళ్లి ఇంటి పట్టా దరఖాస్తు చేసుకున్నామని డబ్బులు కూడా చెల్లించిన ఇంతవరకు పట్టా రాకపోవడమే ప్రశ్నించగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వలేదని ఆ సైట్ ను ప్రస్తుతానికి మూసివేసామని జవాబు ఇవ్వడంతో దరఖాస్దారులు అయోమయానికి గురవడం కనిపిస్తుంది.తాము‌న్న ఇంటిపై ప్రభుత్వం పట్టా ఇస్తే ఇంటిపై శాశ్వత గుర్తింపు ఉంటుందని దరఖాస్తు చేసుకుంటే పట్ట రావడంపై ఆలస్యం అవుతుండడంతో వారందరూ నిరాశ గురవుతున్నారు.పట్టా వస్తే జీవనోపాధి కోసం వ్యాపారం చేసుకోవచ్చా మన్న ధీమాతో ఉన్నామని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో దిక్కుతోచనిస్థితిలో ఉంటున్నామని నిరుద్యోగులు వాపోతున్నారు.8 నెలలుగా డిడి ల రూపంలో డబ్బులు కట్టి కళ్ళు కాయలు కాసేటట్టు వేచి చూస్తున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో దరఖాస్తుదారులు అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 76 ద్వారా ఇంటి క్రమబద్ధీకరణ పట్టాలను ఇప్పించే ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అభివృద్ధి ఊసేలేని భద్రాద్రి ..

## పాలక వర్గం లేదు ... అభివృద్ధి ఊసే లేదు

ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 24 (నినాదం): దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన భద్రాచలం అభివృద్ధి లో ఆమడ దూరంలో ఉంది. గత ప్రభుత్వంలో వంద కోట్ల అభివృద్ధి నిధుల హామీ నీరుగారిపోయింది. భద్రాచలం కు పాలకవర్గం లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనతో కాలం వెళ్లదీస్తుంది. భద్రాచలం పేరెన్నిక గల పుణ్యక్షేత్రం అయినా అభివృద్ధి లో మాత్రం అదఃపాతాలంలో ఉంది . మేజర్ పంచాయతీ గా ఉన్న భద్రాచలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ గా మార్చే ప్రయత్నం చేసింది. స్థానిక ఆదివాసీ ల నుండి వ్యతిరేకత వ్యక్తం అవడంతో ప్రభుత్వం వెనక్కు తగ్గింది . అనంతరం భద్రాచలం ను మూడు పంచాయితీ లుగా విభజిస్తూ జీవో ను విడుదల చేసింది. దీంతో స్థానికులు మూడు పంచాయితీ లో జీవో పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర, తెలంగాణ విభజన నేపథ్యంలో భద్రాచలం లోని 5 మండలాలు ఆంధ్రా లో కలిసాయి . కనీసం ఉన్న భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కు కుంట భూమి లేని పరిస్థితి నెలకొంది. డంప్ యార్డ్ కు స్థలం కేటాయించాలేని దుస్థితి నెలకొంది. ఈ తరుణంలో మూడు పంచాయితీ అంశంపై భద్రాచలం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి మాట రాముడెరుగు ... లేని పోని సమస్యలు సృష్టించ వద్దని ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు .

### మూడు పంచాయితీ లుగా విభజిస్తూ జీవో 45...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీని మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో నంబర్ 45ను గత బీఆర్ ఎస్ సర్కారు విడుదల చేసింది. 17 వార్డులతో భద్రాచలం, 17 వార్డులతో



సీతారామనగర్, 17వార్డులతో శాంతినగర్ పంచాయతీలుగా విభజించారు. పంచాయతీరాజ్ యాక్టు ప్రకారం అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి తీర్మానం చేశారు. గవర్నర్ అనుమతి కోసం పంపగా ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో గవర్నర్ మూడు పంచాయతీల బిల్లును వెనక్కు పంపించారు. 2022 డిసెంబర్ నుంచి ఈ వివాదం నడుస్తోంది. అయితే పట్టువీడని బిఆర్ఎస్ సర్కార్ మాత్రం తిరిగి రెండోసారి కూడా బిల్లును ఆమోదించి గవర్నర్కు పంపించింది. ఆ సమయంలో నాటి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య గవర్నర్ను కలిసి ప్రజల మనోభావాలను వివరించి బిల్లును ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఈలోపు ఎన్నికలు రావడం. ప్రభుత్వం మారడం అన్నీ వరుసగా జరిగిపోయాయి. తాజాగా పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలు ప్రజా సంఘాలు మూడు పంచాయితీ ల నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. భద్రాచలం మేజర్ పంచాయతీకి ఎన్నికలు నిర్వహించి ఇక్కడ ప్రజాపాలన జరగాలనీ విజ్ఞప్తి చేస్తున్నారు. మూడు పంచాయతీల బిల్లు రద్దుచేసి, జీవో నెంబరు 45ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనీ, ఎప్పటిలాగే భద్రాచలాన్ని మేజర్ పంచాయతీగా కొనసాగాలని డిమాండ్ చేస్తున్నారు.

### ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన అభివృద్ధి....

చివరిసారిగా 2013 లో భద్రాచలం పంచాయతీ కి ఎన్నికలు జరిగాయి. పాలకవర్గం ముగిశాక ప్రభుత్వం పంచాయతీ ని మున్సిపాల్టీగా చేయాలని భావించింది, కానీ వ్యతిరేకత రావడంతో మూడు పంచాయతీల అంశాన్ని తెరపైకి తెచ్చింది. 22 వార్డులు, 80వేల జనాభా ఉన్న భద్రాచలంలో పాలకవర్గం లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ ఇతర సమస్యల పరిష్కారం కోసం ఎవరిని ఆశ్రయించాలో తెలియని అయోమయ పరిస్థితి స్థానికుల్లో నెలకొన్నాయి. పెద్ద పంచాయతీ, నిధులు కూడా దండిగా వస్తాయి. వచ్చే డబ్బులు ఎంత ఖర్చు అవు తున్నాయో కనీస జవాబుదారీతనం లేదు . పాలకవర్గం ఉంటే ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ, ప్రతీ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం లో నిధుల వినియోగంపై చర్చ జరుగుతుంది. అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది. ప్రత్యేక అధికారుల పాలనలో భద్రాచలం అభివృద్ధి కుంటుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భద్రాద్రి సమస్యలపై పై దృష్టి సారించాలని భద్రాచలం వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కేటీఆర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి: కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను హనుమంతరెడ్డి తెలిపారు.బుధవారం ఆయన స్థానిక పార్టీ ముఖ్యనేతలతో కలిసి కేటీ ఆర్ కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో సీనియర్ నిజాంపేట్ కాంగ్రెస్ నాయకుల కొలన్ శ్రీనివాస రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్‌రెడ్డి,కాలనీ ప్రెసిడెంట్ గంగాధర్ లింగాలతోపాటు, కిరణ్, మౌలాలి, గురుప్రసాద్, రాజేష్, సుష్మాన్త్, సుమంత్, సతీష్, సత్యనారాయణ, అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**మల్కాజిగిరి, జనవరి 24(నినాదం న్యూస్):** మల్కాజిగిరి ఆనంద్ బాగ్ చౌరస్తా లోని శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను బుధవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మధుబాబు సమక్షంలో లెక్కించగా 4,36,905 (నాలుగులక్షల ముప్పైఆరు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు) 47రోజుల ఆదాయం అని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎబి రవీంద్రరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి, ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు, అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు, క్లర్క్ సంద్రా సుధాకర్, మల్కాజిగిరి మండలం ఆర్ఐ శ్రీశైలం, ఆలయ మాజీ చైర్మన్ లు ఉమేష్ సింగ్, రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మ కర్తలు ఎం రవీందర్, గణేష్(కన్నా), భక్తులు, మీనాక్షి, రత్న మాణిక్యం, సూర్యకుమారి, రాధమ్మ, మాధవి, వెంకట రత్నం, హేమలత, సుబ్బలక్ష్మి, అనిత, వీణా మాధురి, పావని, పద్మజ, హేమలత, నాగమణి, అన్నపూర్ణ, గాయత్రి , కే భిక్షపతి, రామారావ్, గిరిధర్ రావ్ , నాగేశ్వర రావు, పద్మ, రాధ, శ్రీ లలిత, ఆర్ విజయ లక్ష్మీ, లక్ష్మి భాయీ, సువర్ణ, సరళ, ప్రేమ, కృష్ణ,పార్వతి, తదితర భక్తులు పాల్గొన్నారు.



## హోటళ్లపై రెవెన్యూ అధికారుల దాడి

### సబ్సిడీ సిలిండర్లు పట్టివేత



**సిర్పూర్, జనవరి 24(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్న గర్ పట్టణంలో బుధవారం రెవెన్యూ అధికారులు హోటళ్ళపై దాడులు జరిపి సబ్సిడీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ డీటీ శ్యామలాల్ , ఎన్ఫోర్స్మెంట్ డీటీ లు రాజ్ కుమార్,శ్రీనివాస్, స్థానిక ఆర్ఐ రాజేష్ లతో కలిసి కాగజ్ నగర్ లోని మున్నీ బార్ అండ్ రెస్టారెంట్, కాకతీయ మెస్, మున్ని హోటల్ లను తనిఖీ చేశారు. హోటల్ ల యజమా నులు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లకు బదులుగా డొమెస్టిక్ సిలిండర్ లను వాడుతున్నట్లుగా గుర్తించారు. మూడు హోటల్ లలో 18 డొమెస్టిక్ సిలిండర్ లను స్వాధీనం చేసుకొని, హోటల్ యజమానులపై తెలంగాణ పెట్రోలి యం ప్రొడక్ట్స్ నియంత్రణ చట్టం 1980 ప్రకారం నియమాలు ఉల్లంఘిం చినందున 6-A కేసు నమోదు చేసి పై అధికారులకు నివేదిక సమర్పించినట్లు వారు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సిలిండర్ లను కాగజ్ నగర్ లోని హెచ్ పీ గోదాం కు భద్రత నిమిత్తం అప్పగించినట్లు తెలిపారు.ఎవరైనా హోటల్ యజమానులు కమర్షియల్ సిలిండర్ కు బదులుగా ప్రభుత్వ రాయితీ సిలిండర్లు వాడినా లేదా ఎవరైనా వినియోగ దారులు సిలిండర్లు బ్లాకులో అమ్మినా, కొనుగోలు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పేర్కొన్నారు.



సినిమా నినాదం

## రష్మి జై శ్రీరామ్ పోస్ట్‌కు

# నెటిజన్ల విపరీత వ్యాఖ్యలు

### ఘాటుగా రిప్లై ఇచ్చిన అమ్మడు

టాలీవుడ్ నటి రష్మి గౌతమ్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. జబర్దస్ట్ షో ద్వారా యాంకర్‌గా బుల్లితెరకు పరిచయమై ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతకుముందు సినిమాల్లో నటించినా ఈ భామకు పెద్దగా గుర్తింపురాలేదు. ఈ షో ద్వారా వచ్చిన క్రేజ్‌తో బిగ్ స్క్రీన్‌పై అప్పుడప్పుడు మెరుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటో షూట్స్‌తో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. ఇదిలావుంటే రష్మి తాజాగా ఓ నెటిజన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవంపై ఆనందం వ్యక్తం చేస్తూ రష్మి ఇటీవల ఒక పోస్ట్ చేసింది. అయితే ఈ పోస్ట్‌పై నెటిజన్ రిప్లయ్ ఇస్తూ.. కాషాయపు రంగు చీర కట్టి..
అన్నీ చెడ్డ పనులు చేస్తున్నావు. అంటూ కాస్త అసభ్య పదజాలం వాడాడు. దీంతో రష్మికి మండిపోయినట్టుంది. ఆ ట్వీట్‌కు రిప్లై ఇస్తూ గట్టిగా కౌంటర్లు వేసింది. నేనేమైనా బిల్లులు కట్టకుండా డబ్బులు ఎగ్గొట్టానా? లేదా నా తల్లిదండ్రుల్ని రోడ్డున వదిలేశానా? నా కుటుంబ బాధ్యతలు తీసుకోలేదా?.. ట్యాక్సులు కట్టలేదా?.. నేనేమైనా అసాంఘిక కార్యకలాపాలు, అకృత్యాలు చేశానా? ఎవరి దగ్గరైనా డబ్బులు లాగేసుకున్నానా? మీ దృష్టిలో అసభ్యకరమైన పనులంటే ఏమిటి? ఈ మధ్య కాలంలో ఇలాంటి మాటలు ఎక్కువగా వింటున్నా. పదే పదే ఈ పదంతో నన్ను టార్గెట్ చేస్తున్నారు.. నా వరకు దేవుడి అందరి వాడు. సనాతన ధర్మంలోని మంచి విషయం అదే అంటూ రష్మి గౌతమ్ గట్టి కౌంటర్ ఇచ్చింది.

## స్నేహితుల మధ్య నమ్రత పుట్టినోజు వేడుకలు



సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత శిరోద్కర్ తన పుట్టినరోజుని హైదరాబాదులో ఎంతో సంబరంగా జరుపుకున్నారు. మహేష్ బాబు జర్మనీలో ప్రత్యేక శిక్షణ కోసం వెళ్లారు, బహుశా నమ్రత పుట్టినరోజుని మహేష్ ఇలా మిస్ అవటం ఇదే మొదటి సారి ఏమో. అయితే నమ్రత తన స్నేహితులు చాలామందిని పిలిచారు, అందరూ హాజరయ్యారు. అలాగే తన కుటుంబ సభ్యులు కూడా చాలామంది హాజరయ్యారు. ఈసారి పుట్టినరోజు ఎంతో సంబరంగా, ఒక మంచి జ్ఞాపకంగా చేసుకున్నారు నమ్రత. మహేష్ బాబు సోదరీమణులు మంజుల, ప్రియదర్శిని, పద్మావతి తో పాటు రమేష్ బాబు భార్య కూడా నమ్రత పుట్టినరోజు సంబరాలకు హాజరైన వారిలో వున్నారు. ఇక తన పిల్లలు సితార, గౌతమ్ కూడా నమ్రత దగ్గరే వున్నారు. చాలామంది సెలెబ్రెటీలు హాజరయ్యారు. నారా లోకేష్ భార్య నారా బ్రాహ్మణి వచ్చినవారిలో వున్నారు. అలాగే అల్లు అర్జున్ భార్య అల్లు స్నేహ రెడ్డి కూడా ఈ పుట్టినరోజుకి హాజరయ్యారు.ఇక పింకీ రెడ్డి, దీప్తి రెడ్డి, మంజుల రెడ్డి ఇలా చాలామంది నమ్రత పుట్టినరోజుకి హాజరైన వారిలో వున్నారు. సినీ నటి కీర్తి సురేష్ కూడా హాజరైనట్టుగా తెలుస్తోంది. అలాగే నమ్రత స్నేహితులు చాలామంది వచ్చి ఈ వేడుకని మరింత సంబరంగా ఉండేట్టు చేశారు. ఇప్పుడు ఈ ఫోటోలు సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వున్నాయి.


## డిఫరెంట్‌గా అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్



చిన్న చిన్న పాత్రలతో కమెడియన్ గా మొదలెట్టి ఇప్పుడు కథానాయకుడిగా కూడా సినిమాలు చేస్తున్న సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే నూతన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. దీనికి నూతన దర్శకుడు దుష్యంత్ కటికనేని దర్శకుడు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదలైంది, ఇందులో కామెడీ, చిన్న క్రైమ్, వూర్లో వుండే చిన్న చిన్న గొడవలు కలగలిపి ఒక కథగా మలిచినట్టుగా తెలుస్తోంది. సెలూన్ షాపు నడిపే సుహాస్ ఆ వూర్లో ఏమి జరిగినా అన్నిటిని తనమీదే వేసుకొని ఎలా చిక్కుల్లో పడ్డాడు, వాటినుంచి ఎలా బయటపడ్డాడు అనే ఇతివృత్తంగా ఈ ట్రైలర్ చూస్తుంటే కనపడుతోంది. ఇంతకు ముందు సుహాస్ 'కలర్ ఫోటో' అనే చిత్రంలో కథానాయకుడిగా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు, జాతీయ అవార్డు కూడా వచ్చింది ఆ సినిమాకి. ఆ తరువాత 'రైటర్ పద్మభూషణ్', 'మను చరిత్ర' అనే రెండు సినిమాలో నటించాడు. ఇప్పుడు ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తో ఫిబ్రవరి 2న వస్తున్నాడు. బన్నీవాస్, వెంకటేష్ మహా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు, నిర్మాత ధీరజ్ మొగిలినేని. సుహాస్ సరసన శివాని నగరం అనే అమ్మాయి కథానాయికగా చేస్తుండగా, గోపరాజు రమణ ఇంకో ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. కొత్త నటులకి ఈ సినిమా ద్వారా అవకాశం కలిపించినట్టుగా కనపడుతోంది.

# సోహెల్.. బూట్ కట్ బాలరాజు

బిగ్ బాస్ ఫేమ్ సోహెల్ ఇప్పుడు వరస సినిమాలతో బిజీగా వున్నారు. ఇంతకు ముందు 'మిస్టర్ ప్రగ్నెంట్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సోహెల్, ఆ సినిమాతో తన ప్రతిభని చూపించాడు. అటు క్రిటిక్స్, ఇటు ప్రేక్షకులు ఆ చిత్రాన్ని ఎంతో మెచ్చుకున్నారు. ఇప్పుడు 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు సోహెల్. ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్ విడుదల వేడుకలో సోహెల్ బాగా ఎమోషనల్ అయ్యాడు. సినిమాలు, వెబ్ సిరీస్, రియాలిటీ షో, షార్ట్ ఫిలిం ఇలా ఏది చేసినా గుర్తింపు కోసం చేస్తాం, బతకడానికి చేస్తాం. 'నేను పరిశ్రమలో అడుగుపెట్టినప్పుడు ఓ షార్ట్ ఫిలింలో నటించాను. తరువాత 'కొత్త బంగారు లోకం' సినిమాలో చిన్న పాత్ర చేసాను. ఆలా చేసుకుంటూ ఈరోజు ఈ స్థాయికి వచ్చాను' అని అన్నాడు సోహెల్. ఇలా తన గురించి చెపుతూ సంక్రాంతి పండగ నాడు ఒక హీరోకి ఫోన్ చేస్తే అతను ఫోన్ లిఫ్ట్ చేసాడు, 'నేను సోహెల్' అనగానే ఫోన్ పెట్టేసాడు అని చెప్పి బాధపడ్డాడు సోహెల్. వాళ్లంతా పెద్ద హీరోలు, కానీ వెంకటేష్‌కి ఒక మెసేజ్ పెడితే వెంటనే నాకు అల్ ది బెస్ట్ చెప్తూ సమాధానం ఇచ్చారు. వాయిస్ మెసేజ్ కూడా పెట్టారు. నాకు చాలా ఆనందం వేసింది. అందరూ ఒకేలా వుండరు అని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, తనలాంటి వాళ్లు అడిగినప్పుడు ఒక మాట సాయం చేస్తే చాలు అని సోహెల్ బాధపడుతూ చెప్పాడు. ఈ సినిమాలో సోహెల్ పక్కన మేఘలేఖ కథానాయకురాలిగా నటిస్తోంది. ఇంకా ఇందులో ఇంద్రజ, అనన్య నగెళ్ల, సునీల్, ముక్కు అవినాష్, రోహిణి మున్నగువారు వున్నారు. శ్రీ కోనేటి దర్శకుడు ఈ సినిమాకి, కాగా ఈ సినిమాతో సోహెల్ నిర్మాతగా కూడా మారాడు. భీమ్స్ ఈ సినిమాకి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఫిబ్రవరి 2 న విడుదలవుతోంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741